# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు బీఆర్ఎస్ 'గురుకుల బాట': కేటీఆర్

2


సంపుటి:01 | సంచిక:21 | గురువారం | నవంబర్ 28, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana


# లా అండ్ ఆర్డర్ కి విఘాతం కలిగిస్తే.. సహించను



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- రాష్ట్రంలో కూటమి నేతలకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'లా అండ్ ఆర్డర్' సమస్య సృష్టించేలా అధికార పార్టీ నేతలు వ్యవహరిస్తే ఏ మాత్రం సహించేది లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. కూటమిలో భాగస్వాములు గా ఉన్న పార్టీల నేతలు క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ లేకుండా కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. రాయలసీమ బొగ్గు విద్యుదుత్పత్తి కేంద్రం నుంచి బూడిద తరలింపు విషయంలో ఆధిపత్య పోరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి మధ్య బూడిద తరలింపు, సరఫరాపై వివాదం నెలకొనగా ఆ ఫ్లైయాష్ వివాదం సీఎం చంద్రబాబు దృష్టికి వచ్చింది. ఈ క్రమంలో సీఎం కూటమి నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై సీఎం చంద్రబాబు సీఎంవో అధికారులు, జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.బూడిద తరలింపు విషయంలో రాజకీయ వివాదంపై సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరు పార్టీల నేతల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన చంద్రబాబు ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా నేతల వ్యవహారం ఉందని అన్నారు.

మిగతా 2లో

## నారా లోకేశ్ ను అభినందించిన సీఎం చంద్రబాబు

-కొద్ది వ్యవధిలోనే 52 లక్షల టీడీపీ సభ్యత్వాల నమోదు

-టీడీపీ నేతలతో టెలి కాన్ఫరెన్స్ లో ప్రత్యేకంగా ప్రస్తావించిన చంద్రబాబు

-సరైన వ్యక్తిని సరైన చోట ఉంచుతామని చెప్పామని వెల్లడి

-ఆ ప్రకారమే... కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులిచ్చామని స్పష్టీకరణ

2




# గంజాయి విక్రయిస్తే సంక్షేమ పథకాలు కట్

## ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్కోర్స్ ను ఈగిల్ గా మారుస్తూ కీలక నిర్ణయం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ను పూర్తిస్థాయిలో నియంత్రణ చేయాలని అందుకు ఇకపైన క్షేత్రస్థాయిలోకి వెళ్లి వీటిని అమ్ముతున్న వారిపైన, రవాణా చేస్తున్న వారిపైన, సాగు చేస్తున్న వారిపైన ఉక్కుపాదం మోపాలని ఏపీ మంత్రి నారా లోకేష్ ఆదేశాలు జారీ చేశారు.గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను నియంత్రణకు ఏర్పాటైన మంత్రుల ఉప సంఘం మూడవ సమావేశంలో గంజాయి, డ్రగ్స్ నివారణకు చేపట్టవలసిన చర్యల పైన చర్చించారు. కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్కోర్స్ ను ఈగిల్ గా మారుస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్ గా ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ కు నామకరణం చేశారు. ఇక గంజాయి సాగును కట్టడి చేయాలని, దీనిని కట్టడి చేయడానికి టెక్నాలజీని వాడుకోవాలని సమావేశంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ సూచించారు. గంజాయి సాగు ధ్వంసం చేయటానికి డ్రోన్లను ఉపయోగించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో పది మంది సభ్యులతో కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు.పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు ఇలా ప్రతిచోట ఈగిల్ కమిటీలతో మాదకద్రవ్యాలను నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి కేసుల్లో ఉన్న వారి ఫోటోలను ప్రత్యేక వెబ్సైట్లో, పోలీస్ స్టేషన్లో పొందుపరచాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు ఎవరైతే గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తారో వారి కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమాన్ని కట్ చేయాలని సమావేశంలో పాల్గొన్న సభ్యులు అభిప్రాయపడ్డారు.

మిగతా 2లో



# థ్యాంక్యూ పీఎం

## మోడీతో పవన్ కళ్యాణ్ భేటీ, ప్రశంసల వర్షం

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీతో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం భేటీ అయ్యారు. పార్లమెంట్ భవనంలోని ప్రధానమంత్రి కార్యాలయంలో ఆయనతో సమావేశమయ్యారు. జలజీవన్ మిషన్ అమలులో రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆ పథకం కాలపరిమితిని పొడిగించాల్సిన అంశాలపై ప్రధాని మోడీతో చర్చించారు.ఆ తర్వాత ప్రధాని మోడీపై ఎక్స్(ట్విట్టర్) వేదికగా పవన్ కళ్యాణ్ ప్రశంసల వర్షం కురిపించారు. 'ప్రధాని నరేంద్ర మోడీ నాపై చూపే అభిమానం.. అప్యాయత ఎంతో విలువైనది.

మిగతా 2లో



# అదానీ దేశం పరువు తీస్తే... జగన్ రాష్ట్ర పరువు తీశారు

నేడు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసిన షర్మిల

జగన్-అదానీ విద్యుత్ డీల్ పై విచారణ చేయించాలని విజ్ఞప్తి

డీల్ రద్దు చేయాలని డిమాండ్

2

# రఘురామ చిత్రహింసల కేసులో... విజయపాల్ కు 14 రోజుల రిమాండ్




2

-కస్టడీలో రఘురామను చిత్రహింసలు పెట్టారంటూ విజయపాల్ పై ఆరోపణలు

-నాడు సీఐడీ అదనపు ఎస్పీగా ఉన్న విజయపాల్

# అదానీని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?: రాహుల్ గాంధీ



# స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యం అదే

స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై నారా లోకేశ్ సమీక్ష

స్కిల్ సెన్సస్ నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉండాలని స్పష్టీకరణ

ప్రీ ఎసెస్ మెంట్ తో పాటు అర్హతలను ఇంటిగ్రేట్ చేయాలని సూచన

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- స్కిల్ సెన్సస్ అంతిమంగా నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలని, యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్ బుధవారం నాడు సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... ఎసెస్ మెంట్ చేయకుండా కేవలం సెన్సస్ వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని, ప్రీ ఎసెస్ మెంట్ కూడా వేగంగా పూర్తిచేయాలని అన్నారు. సెన్సస్ తోపాటే యువత, విద్యార్థుల అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, దీనివల్ల వారికి ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని తెలిపారు. బేసిక్ ఎసెస్ మెంట్ చేయడానికి ఇన్ఫోసిస్ సంస్థ అంగీకరించినట్లు అధికారులు చెప్పారు. ఎన్యుమరేషన్ సమయంలో ఇళ్లవద్ద అందుబాటులో లేనివారు యాప్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు వారు తెలిపారు. సెన్సస్ పూర్తయిన తర్వాత జె.పాల్ సంస్థ ద్వారా ఎనలిటిక్స్ కూడా త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి సూచించారు. స్కిల్ సెన్సస్ తర్వాత పూర్తిస్థాయి సమాచారాన్ని వివిధ పరిశ్రమలు, సంస్థలకు అందుబాటులోకి తెస్తే వారికి అవసరమైన వారిని రిక్రూట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రానికి పెద్దఎత్తున తరలివస్తున్న కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఏవిధమైన సిబ్బంది అవసరమో తెలుసుకోవాలని, సంబంధిత అర్హతలుగల అభ్యర్థుల సమాచారాన్ని వారికి అందుబాటులో ఉంచాలన్నారు. సెన్సస్ డాటాను లింక్డ్ ఇన్, నౌకరీ. కామ్, జాబ్ ఎక్స్ తదితర సంస్థలకు అనుసంధానిస్తే ఆయా ఏజన్సీల ద్వారా కూడా ఉద్యోగావకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. ఉద్యోగార్థుల కచ్చితమైన సమాచారం కోసం పీఎఫ్, ఈఎస్ఐ, జీఎస్టీ వంటి శాఖల సమాచారాన్ని కూడా ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్కిల్ డెవలప్ స్పెషల్ ప్రాజెక్టులపైనా మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. ట్రైన్ అండ్ హైర్ ప్రాతిపదికన వివిధ యూనివర్సిటీల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఐబిఎం, మైక్రోసాఫ్ట్ కంపెనీలు అంగీకారం తెలిపినట్లు అధికారులు తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్) ఆధ్వర్యంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసి, నిర్మాణ రంగ కార్మికులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## రఘురామ చిత్రహింసల కేసులో... విజయపాల్ కు 14 రోజుల రిమాండ్

ప్రజాభూమిప్రతినిధి, గుంటూరు:-
డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ విశ్రాంత ఏఎస్పీ విజయపాల్ కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. విజయపాల్ ను ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణ అనంతరం పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనను గుంటూరు తరలించి, కోర్టులో హాజరుప రిచారు. విజయపాల్ ను కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరారు.

రఘురామకృష్ణరాజును చిత్రహింసలు పెట్టడం వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. దీని వెనుక కుట్రదారులు ఎవరో తేలాలంటే విజయపాల్ ను కస్టడీలోకి తీసుకుని విచారించాల్సి ఉందని పోలీసులు కోర్టుకు వివరించారు. ఈ క్రమంలో, న్యాయస్థానం విజయపాల్ కు రెండు వారాల రిమాండ్ విధించింది.

# గంజాయి విక్రయిస్తే సంక్షేమ పథకాలు కట్

మొదటిపేజీ తరువాయి
గంజాయి నియంత్రణకు కఠిన నిర్ణయాలు ఇక గంజాయి సాగు చేయకుండా అవగాహన కల్పించడం మాత్రమే కాకుండా, వారికి ప్రత్యామ్నాయం కూడా కల్పిస్తున్నామని ఈ సమావేశంలో పాల్గొన్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి వారికి కావలసిన సహాయాన్ని అందిస్తామని ఈ మేరకు నిర్ణయం కూడా తీసుకున్నట్టు ఆమె పేర్కొన్నారు. మొత్తంగా నార్కోటిక్స్ నియంత్రణపై క్యాబినెట్ సబ్ కమిటీ భేటీలో గంజాయి, మాదకద్రవ్యాలతో తప్పుదారిన పోతున్న వారిని సక్రమ మార్గంలోకి తీసుకురావడానికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

# లా అండ్ ఆర్డర్ కి విఘాతం కలిగిస్తే.. సహించను

మొదటిపేజీ తరువాయి
లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించేలా అధికార పార్టీ నేతలు వ్యవహరిస్తే ఏమాత్రం సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. మొత్తం ఘటనపై పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా సమస్య రాకుండా చూడాలని, ఈ విషయంలో కఠినంగా ఉండాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# నారా లోకేశ్ ను అభినందించిన సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వల్ప వ్యవధిలోనే 52 లక్షల టీడీపీ సభ్యత్వాలు నమోదు చేయించడంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ను అభినందించారు. సభ్యత్వ నమోదులో తొలి 10 స్థానాల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నాయకులను కూడా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి వారి కష్టానికి తగిన గుర్తింపును ఇచ్చామని అన్నారు. సరైన వ్యక్తిని సరైన చోట ఉంచుతామని చెప్పామని, చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. ఇక, కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం తీసుకువచ్చామని చంద్రబాబు వెల్లడించారు. పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని చెప్పారు. త్వరలో సాగునీటి సంఘాలు, సహకార సంఘాల ఎన్నికలు ఉన్నాయని... ఈ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులే గెలిచేలా కృషి చేయాలని చంద్రబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కార్యకర్తలను ఆర్థికంగానూ, రాజకీయంగానూ పైకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గడచిన ఐదేళ్లలో పార్టీ క్యాడర్ బీమా, ఆరోగ్యం, విద్య కోసం రూ.140 కోట్ల మేర సాయం అందించామని వెల్లడించారు.(రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు రూ.1,400 కోట్లు మంజూరు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు లేకుండా చూస్తామని చెప్పారు. యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకెళుతున్నామని వివరించారు. మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని తప్పులు చేసేవారికి చట్టపరంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు. గత ఐదేళ్లు విచ్చలవిడిగా ఎక్కడిక్కడ భూ సమస్యలు సృష్టించారని చంద్రబాబు ఆరోపించారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తామని చెప్పారు.

# స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యం అదే

మొదటిపేజీ తరువాయి
దీనిపై ఇప్పటికే ఎల్ అండ్ టి సంస్థతో చర్చలు జరుపుతున్నట్లు అధికారులు వివరించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో పెద్దఎత్తున నిర్మాణ కార్యకలాపాలు జరగనున్నందున నిర్మాణరంగానికి సంబంధించిన కంపెనీలను రప్పించి శిక్షణ ఇప్పించాలని మంత్రి సూచించారు. ఓంక్యాప్ ద్వారా విదేశాల్లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో యువతకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా జర్మనీలో నర్సింగ్ స్టాఫ్ కు డిమాండ్ ఉన్నందున ఆ లాంగ్వేజ్ లో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో విద్యార్థులకు శిక్షణ ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాలసీకి లోబడి అమరావతిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు కూడా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# విశాఖ తాగూర్ ల్యాబ్స్ ప్రమాదంపై సీఎం చంద్రబాబు ఆరా

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
విశాఖ పరవాడలోని తాగూర్ ఫార్మా ల్యాబొరేటరీస్ పరిశ్రమలో విష వాయువులు లీకైన ప్రమాదం గురించి సీఎం చంద్రబాబు ఆరా తీశారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన చికిత్స అందేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వం తరఫున వారికి అండగా ఉండాలని సూచించారు. బాధితులకు అందుతున్న సాయంపై జిల్లా యంత్రాంగం, సంబంధిత మంత్రులు స్వయంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.తాగూర్ ల్యాబ్స్ లో విషవాయువులు లీకైన ఘటనలో 9 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఒడిశాకు చెందిన అమిత్ (23) అనే కార్మికుడు మృతి చెందాడు. ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ వెల్లడించారు. ఇద్దరు కార్మికులకు వెంటిలేటర్ పై చికిత్స అందిస్తున్నారని తెలిపారు. ఘటన స్థలాన్ని పరిశీలించాలని ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ను ఆదేశించామని చెప్పారు. ప్రమాద స్థలంలో సీసీ టీవీ ఫుటేజి సేకరిస్తున్నామని వివరించారు. రియాక్టర్ కమ్ రిసీవర్ ట్యాంక్ నుంచి లిక్విడ్ హెచ్ సీఎల్ లీకైందని కలెక్టర్ వెల్లడించారు. కాగా, పరవాడ జవహర్ లాల్ నెహ్రూ ఫార్మా సిటీలో ప్రమాదంపై హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రతా పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించినా, పరిశ్రమల యాజమాన్యాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయంటూ మండిపడ్డారు.

# థ్యాంక్యూ పీఎం

మొదటిపేజీ తరువాయి
పార్లమెంటు సమావేశాల మధ్య తన విలువైన సమయాన్ని నా కోసం కేటాయించారు. గాంధీనగర్లో మోడీతో నా తొలి సమావేశం నుంచి ఈ భేటీ వరకు, మోడీకి పని పట్ల ఉన్న నిబద్ధత, దేశం పట్ల ఉన్న ప్రేమ నిజంగా స్ఫూర్తిదాయకం' అంటూ పవన్ కళ్యాణ్ ప్రశంసించారు.ఈ సందర్భంగా ప్రధాని మోడీకి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు. అంతకుముందు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్ను పవన్ కళ్యాణ్ కలిశారు. అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడారు.

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడిందని పవన్ మండిపడ్డారు. ముఖ్యంగా ఎర్రచందనం అక్రమ రవాణా జరగడమే శోచనీయంగా ఉంది. ఏపీకి చెందిన రూ. 110 కోట్ల విలువైన ఎర్రచందనం దుంగలు కర్ణాటకలో దొరికాయి. వాటిని ఆ రాష్ట్రం విక్రయించింది. విదేశాల్లో దొరికినా భారతదేశానికి తిరిగి తీసుకురావచ్చు. కానీ, పొరుగు రాష్ట్రం నుంచి వాటిని వైసీపీ ప్రభుత్వం ఏపీకి తిరిగి తీసుకురాలేకపోయిందని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. ఆ ఎర్రచందనంను తిరిగి ఏపీకి తీసుకువచ్చే అంశంపై కేంద్రమంత్రితో చర్చించినట్లు తెలిపారు. అదానీ పవర్ ప్రాజెక్టు అంశం గురించి ఆయన మాట్లాడారు. ఈ విషయాన్ని లోతుగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి. అంతర్జాతీయ స్థాయిలో ఏం జరిగింది? దీనిపై పూర్తి అవగాహన అవసరం అని పవన్ అన్నారు. మరోవైపు, బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న హింసను పవన్ కళ్యాణ్ తీవ్రంగా ఖండించారు. బంగ్లాదేశ్ ఏర్పడటానికి భారత సైన్యం చేసిన త్యాగాలు మరవకూడదన్నారు. ఇక్కడ మైనార్టీలను ఎలా చూస్తున్నాం? అక్కడ మైనార్టీ హిందువులను ఎలా చూస్తున్నారు? అని ప్రశ్నించారు. పాలస్తీనాలో ఏదైనా జరిగినప్పుడు స్పందించే ప్రముఖులు.. బంగ్లాదేశ్లో జరిగే ఈ దుర్ఘటనలపై ఎందుకు స్పందించరు? అని పవన్ నిలదీశారు.

# రఘురామ చిత్రహింసల కేసులో... విజయపాల్ కు 14 రోజుల రిమాండ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ విశ్రాంత ఏఎస్పీ విజయపాల్ కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. విజయపాల్ ను నిన్న ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణ అనంతరం పోలీసులు అరెస్ట్ చేశారు. ఇవాళ ఆయనను గుంటూరు తరలించి, కోర్టులో హాజరుపరిచారు. విజయపాల్ ను కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరారు. రఘురామకృష్ణరాజును చిత్రహింసలు పెట్టడం వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. దీని వెనుక కుట్రదారులు ఎవరో తేలాలంటే విజయపాల్ ను కస్టడీలోకి తీసుకుని విచారించాల్సి ఉందని పోలీసులు కోర్టుకు వివరించారు. ఈ క్రమంలో, న్యాయస్థానం విజయపాల్ కు రెండు వారాల రిమాండ్ విధించింది.

# నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు బీఆర్ఎస్ 'గురుకుల బాట': కేటీఆర్

గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, కాలేజీలను పరిశీలించనున్న బీఆర్ఎస్

గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని విమర్శ

సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా

ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేస్తున్నట్లు వెల్లడి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు.గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేడన్నారు. అయినా సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు.విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీ వేస్తున్నామన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గురుకులాలను పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. ఈ అంశాలను తాము అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు.

# ప్రధాని మోదీని కలిసిన తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు



న్యూఢిల్లీ:ప్రధాని నరేంద్రమోదీని తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిశారు. వారితో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కూడా ఉన్నారు. వారు ప్రధాని మోదీకి శాలువా కప్పి సత్కరించారు. ఎంపీలను, ఎమ్మెల్యేలను ప్రధాని ఆప్యాయంగా పలకరించారు. వారితో వివిధ అంశాలపై మాట్లాడారు. ప్రధానిని కలిసిన వారిలో ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ధర్మపురి అర్వింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు రాజాసింగ్, కాటిపల్లి వెంకటరమణా రెడ్డి తదితరులు ఉన్నారు. మోదీ ఈ సందర్భంగా రాజాసింగ్ను తన దగ్గరకు పిలిచి భుజం తట్టారు.

# ప్రశ్నిస్తే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారు: కిషన్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
తెలంగాణలో ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బెదిరింపులు, తిట్ల పురాణాలు తప్ప ఏమీ సాధించలేదని అన్నారు. సమస్యలపై మాట్లాడితే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారని... తన డీఎన్ఏ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు. మిగిలిన వారి మాదిరి 10 పార్టీలు మారిన డీఎన్ఏ తనది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను డిసెంబర్ 1 నుంచి 5 వరకు ప్రజలకు వివరిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాష్ట్రం నష్టపోతుందని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపడుతోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నిర్మాణాత్మక పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు.

# అదానీ దేశం పరువు తీస్తే... జగన్ రాష్ట్ర పరువు తీశారు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నేడు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసి జగన్-అదానీ విద్యుత్ డీల్ పై వినతి పత్రం అందించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లు, రూ.1,750 కోట్ల ముడుపుల వ్యవహారంపై విచారణ జరిపించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని గవర్నర్ ను కోరారు. ఈ విద్యుత్ డీల్... అదానీకి లాభం-రాష్ట్ర ప్రజలకు పెనుభారం అని షర్మిల అభివర్ణించారు. ప్రపంచం మొత్తం ఈ ముడుపుల గురించే చర్చించుకుంటోందని, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రం పరువుపోయిందని షర్మిల పేర్కొన్నారు. అదానీ దేశం పరువు తీస్తే, జగన్ రాష్ట్ర పరువు తీశారని విమర్శించారు. ఈ స్కాంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాలని జాతీయ కాంగ్రెస్ కోరిందని, రాష్ట్రంలో కూడా దీనిపై దర్యాప్తు చేయాలని, అదానీతో ఒప్పందాన్ని రద్దు చేయాలని ఏపీసీసీ డిమాండ్ చేస్తోందని షర్మిల స్పష్టం చేశారు. "ఒక యూనిట్ రూ.1.99కి లభ్యమయ్యే విద్యుత్ ను రూ.2.49కి కొనుగోలు చేశారు. ఈ ధరకు అన్ని చార్జీలు కలిపితే ఒక యూనిట్ విద్యుత్ ధర రూ.5 దాటిపోతుంది. ఈ ధర ప్రకారం పాతికేళ్లకు ఒప్పందం కుదుర్చుకున్నారంటే... ఈ తరాన్ని మాత్రమే కాదు, రాబోయే తరాన్ని కూడా తాకట్టు పెట్టినట్టే... లక్షల కోట్ల ప్రజల సొమ్మును అదానీకి దోచిపెట్టినట్టే! ఇదో పెద్ద స్కాం అంటూ నాడు విపక్షంలో ఉన్న టీడీపీ ఆందోళనలు కూడా చేసింది. ఆ ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేసింది. కానీ, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మాత్రం టీడీపీ ఆ డీల్ గురించి మౌనం దాల్చింది. జగన్-అదానీ డీల్ పై ఎందుకు సైలెంట్ అయ్యారని చంద్రబాబును అడుగుతున్నా. ఎవరికి భయపడుతున్నారు... అదానీకా, మోదీకా? చర్యలకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారు? అదానీతో ఏమైనా ములాఖత్ అయ్యారా?" అంటూ షర్మిల ప్రశ్నించారు.

# అదానీని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ:సోలార్ విద్యుత్ కాంట్రాక్టుల కోసం దేశంలోని వివిధ రాజకీయ నాయకులు, అధికారులకు అదానీ గ్రూప్ రూ. 2,200 కోట్ల లంచం ఇచ్చిందనే అభియోగాలు కలకలం రేపుతున్నాయి. పార్లమెంట్ ఉభయ సభలను కూడా అదానీ అంశం కుదిపేస్తోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్ సభలో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంలోని కొందరు పెద్దలు అదానీని కాపాడుతున్నారని... అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. చిన్న విషయాలకే వందలాది మందిని అరెస్ట్ చేస్తున్నారని... అదానీని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. అదానీ జైల్లో ఉండాలని అన్నారు. తనపై వచ్చిన లంచాల ఆరోపణలను అదానీ ముమ్మాటికీ ఒప్పుకోరని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ మహేశ్ జెఠ్మలానీ మాట్లాడుతూ... రాజకీయ లబ్ధి కోసం అదానీ వ్యవహారాన్ని కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. అమెరికా న్యాయస్థానంలో వచ్చిన ఆరోపణలను గుడ్డిగా అనుసరించడం సరికాదని అన్నారు.

# పెన్షన్ల పంపిణీలో మార్పు ప్రభుత్వం కీలక నిర్ణయం..!!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సూపర్ సిక్స్ పథకాలను విడతల వారీగా అమలుకు వీలుగా నిర్ణయాలు తీసుకుంటోంది. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్ రూ 4 వేలకు పెంచుతూ నిర్ణయించింది. ప్రతీ నెలా ఒకటో తేదీనే ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేస్తోంది. కొత్త పెన్షన్లకు దరఖాస్తుల విషయంలోనూ తాజా స్పష్టత ఇచ్చింది. ఇక, డిసెంబర్ 1న పంపిణీ చేయాల్సిన పెన్షన్ల అంశం పైన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని కేటగిరీల పెన్షన్ ను పెంచి అమలు చేస్తోంది. ప్రతీ నెలా ఒకటో తేదీన సీఎం చంద్రబాబు సహా, మంత్రులు..ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. వైసీపీ హయాంలో వాలంటీర్లు ప్రతీ నెలా ఒకటో తేదీన లబ్ధి దారుల ఇంటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసే వారు. ఇప్పుడు కూటమి పాలన లో వాలంటీర్లను పక్కన పెట్టారు. వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బందితోనే లబ్దిదారుల ఇళ్లకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు.30వ తేదనే పెన్షన్లు రాష్ట్ర వ్యాప్తంగా ఒకటో తేదీన పెన్షన్ల పంపిణీ అంశాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది.

పంపిణీ విధానాన్ని రియల్ టైం లో పరిశీలిస్తోంది. ఒకటో తేదీనే దాదాపుగా పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. అయితే, డిసెంబర్ 1వ తేదీన అందించాల్సిన పెన్షన్ల విషయంలో ప్రభుత్వం తాజాగా అధికార యంత్రాంగానికి కీలక సూచన చేసింది. డిసెంబర్ 1వ తేదీ ఆదివారం కావటంతో.. ఒక రోజు ముందుగానే ఈ నెల 30వ తేదీన పెన్షన్లను పంపిణీ చేయాలని ప్రభుత్వ నిర్దేశించింది. మార్గదర్శకాలు ఈ మేరకు సచివాలయాల సిబ్బంది .. నగదు పంపిణీ సిద్దం చేయాలని స్పష్టం చేసింది. దీంతో, రాష్ట్ర వ్యాప్తంగా 64 లక్షల కు పైగా ఉన్న పెన్షన్ లబ్ధి దారులకు నవంబరు 30న శనివారం రోజున పెన్షన్లు అందనున్నాయి. వరుసగా రెండు నెలలు పెన్షన్లు తీసుకోని వారు సైతం ..మూడో నెల ఒకేసారి పెన్షన్లు తీసుకునే విధంగా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. దీంతో, ఈ నవంబర్ నెల తొలి రోజున..చివరి రోజున ఒకే నెల రెండు సార్లు లబ్దిదారులను పెన్షన్ అందినట్లు అవుతుందని అధికారులు చెబుతున్నారు.

ప్రజాభూమి

# బీటెక్ రవి కృషి ఫలితంగా రూ. 10 లక్షలు విడుదల

- హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు
- టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

తెలుగుదేశం పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ బీటెక్ రవి కృషి ఫలితంగా రూ. 10 లక్షల నిధులు విడుదలైనట్లు వేంపల్లె మండల టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, హర్షం వ్యక్తం చేశారు. స్థానిక జడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు త్రాగునీరు కోసం అవస్థలు పడుతున్నారని, ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదని బిటెక్ రవి దృష్టికి ఉపాధ్యాయులు, పాత్రికేయులు తీసుకెళ్లారు. ఆయన ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, అవసరమ్మైన నిధులను విడుదల చేసేందుకు కృషి చేశారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిటెక్ రవి అహర్నిశలు శ్రమిస్తున్నట్లు కన్వీనర్ రామమునిరెడ్డి వెల్లడించారు.

# దివ్యాంగులకు సేవ చేయడం బాధ్యత

## - కరస్పాండెంట్ బిఎస్. రమణారెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



దివ్యాంగులకు సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని స్థానిక ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి అన్నారు. బుధవారం తన పుట్టిన రోజును పురస్కరించుకుని స్థానిక భవిత దివ్యాంగ కేంద్రానికి స్మార్ట్ టెలివిజన్ నీ బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి జీవిత ప్రయాణం సమాజానికి ఆదర్శంగా నిలవాలని, దీనికి అనుగుణంగా శ్రమించి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలన్నారు. దీంతో పాటు సమాజంలోని నిస్సహాయత స్థితిలో ఉన్న వారికి అండగా నిలిచి చేయూత అందించాలన్నారు. కేంద్రంలోని చిన్నారులకు విశిష్ట సేవలందిస్తున్న ఐఆర్టీలు యశోద, సుజాత, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలపై దృష్టి సారించిన మున్సిపల్ చైర్మన్ అప్పటికప్పుడే పరిష్కారం

ప్రజాభూమి, హిందుపురం



ఇటీవల మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన బలరామిరెడ్డి పట్టణ సమస్యలపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా తన దృష్టికి వచ్చిన వివిధ సమస్యలపై బుధవారం మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి అప్పటికప్పుడే పరిష్కరించారు. ఇందులో భాగంగా స్థానిక మున్సిపల్ పరిధిలోని నినకంపల్లి రోడ్డులో... మున్సిపల్ శారద పాఠశాల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని.... మురిగి కాలువలను శుభ్రం చేయించారు. పారిశుద్ధ డంప్ ను కూడా శుభ్రం చేయించారు. ఎన్నో రోజులుగా నీటి సరఫరా పైపు లైన్ ను మరమ్మత్తు చేయించారు. ఆయా ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ ను వేయించారు. ఈ సందర్భంగా స్థానికులు మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డికి ధన్యవాదాలు చెప్పారు. మున్సిపల్ శానిటరి అధికారి శంకర్ తదితర మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు

# కంది, అలసంద, మిరప పంటలను పరిశీలించిన ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలంలోని కొత్తపల్లి, ఇడుపూరు గ్రామాల యందు పొలంపిలుస్తుంది కార్యక్రమం ఏ.ఓదేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహిం చడం జరిగింది. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కంది, అలసంద పంటల యందు మారుకా మచ్చలపురుగును గమనించి ఉధృతిని బట్టి నివారణకు ఒక ఎకరానికి క్లోరో పైరిపాస్ 50% ఈసీ.ఏ300 లేదా ఇమామేక్టిన్ బెంజోయేట్ ఏ100 గ్రామ్స్ లేదా ఫ్లూబెండామైడ్ఏ50 ఎమ్మెల్%శ్రీ% వేప నూనెఏ300 %ఎశ్రీ% తో కలిపి పిచికారీ చేసుకోవడం ద్వారా వాటి ఉధృతి తగ్గుతుందని తెలిపారు. హెచ్.ఓ రమేష్ మిరప పంటను పరిశీలించి కొమ్మ ఎండతెగులు గురించి, దాని నివారణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగింది. తదుపరి కొత్తపల్లి, ఇడుపురు గ్రామాల యందు గ్రామ సభలు నిర్వహించి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా ప్రస్తుతం రబీ సీజన్ యందు సాగు చేసిన మిముము, శనగ, జొన్న, మొక్కజొన్న, వరి, మిరప పంటలకు రైతులు బీమా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, ఇడుపురు రైతుసేవా కేంద్రం సిబ్బంది సంధ్యా మరియు సాయిరామ్ రైతులు పాల్గొన్నారు.

# వివో ఏ ల రికవరీ పై అవగాహన సదస్సు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంలోని డ్వాక్రా బజార్లో వెలుగు కార్యాలయంలో మార్కాపురం నియోజక వర్గంలోని తర్లపాడు కొనకన మిట్ల పొదిలి మండలాలకు సంబంధించిన వివో ఏ లకు ప్రాజెక్టులో నిర్వహిస్తున్న రుణాల రికవరీ. ఉమెన్ లేడ్ ఎంటర్ప్రైజెస్ ఎస్ ఎస్ జ్యోతి ఇన్కమ్ ప్రొఫైల్ యాప్ సర్వే గురించి బ్యాంకు రుణాల గురించి ముఖ్యంగా బాల్య వివాహాల గురించి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి జండర్ విషయాల పైన వివో ఏ లకు గౌరవ ప్రాజెక్టు డైరెక్టర్ టి. వసుంధర మేడం వివో ఏ లను రివ్యూ నిర్వహించారు. అదేవిధంగాగ్రామస్థాయిలో పేదలతో పనిచేస్తున్న గ్రామ సంఘ వివో ఏలు చక్కగా పనిచేయాలని అన్ని రకాల సర్వేలను తప్పులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని మహిళా సంఘ సభ్యులు అందరూ తీసుకున్న రుణాలు ద్వారా జీవనోపాలను మెరుగుపరచుకొని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో డి.పి.ఎం.ఐబి నరసింహారావు ఎస్వీఈపీ ఏ.పీఎమ్ సుబ్బారావు తర్లుపాడు ఏపిఎం రమేష్ మార్కాపురం ఏ.పి.యం. డి పిచ్చయ్య శ్రీనిధి మేనేజర్ సులోచన ఎల్ సి నాగభూషణం సీసీలు వివో ఎల్ అందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమం మార్కాపురం ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది సమావేశానంతరం వెలుగు సిబ్బంది వివోఏలతో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయం నుండి హెచ్డిఎఫ్సి బ్యాంక్ వరకు జెండర్ ర్యాలీ నిర్వహించడం జరిగింది

# నారావారిపల్లెలో చురుగ్గా కొనసాగుతున్న ఏర్పాట్లు.!ఏర్పాట్లనుపర్యవేక్షిస్తున్న పులివర్తి నాని .

## .తిరుపతి జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగానీ సత్య ప్రసాద్ , జిల్లా కలెక్టర్, ఎస్పి కి ఏర్పాట్లపై వివరించిన పులివర్తి నాని..

ప్రజా భూమి,చంద్రగిరి:

మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు కర్మక్రియల ఏర్పాట్లు నారావారిపల్లెలో నిర్వహిస్తున్నారు. ఏర్పాట్లను తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పి సుబ్బరాయుడు పర్యవేక్షించారు. గురువారం నారావారిపల్లిలోజరుగుతున్న నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామూర్తి నాయుడు కర్మక్రియలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఏర్పాట్లనుగతకొద్దిరోజులుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు.బుధవారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పి సుబ్బ రాయుడు ఇతర జిల్లా ఉన్నతఅధికారులతో కలిసిఏర్పాట్లనుపర్యవేక్షించారు. అక్కడ చేసిన ఏర్పాట్లను పులివర్తి నాని మంత్రికి,జిల్లాఉన్నతాధికారులకు వివరించారు. రాష్ట్ర ముఖ్య మంత్రితో పాటుగా కొంత మంది మంత్రులు, ఎమ్మెల్యేలురానుండడంతో భద్రతఏర్పాట్లు కట్టు



దిట్టంగా ఏర్పాట్లు చేసినట్లు మంత్రికి వివరించారు. వచ్చిన ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే పులివర్తి నాని మండల నాయకులను ఆదేశించారు. వాతావరణ శాఖఅధికారులహెచ్చరికతో తుఫాను ప్రభావం ఉన్నందున జర్మన్ టెంట్లు ఏర్పాటు చేశారు.

# శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఘనంగా కార్తీక వనభోజనాలు..!



ప్రజాభూమి,చంద్రగిరి :

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో బుధవారం కార్తీక వనభోజనాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఆలయంలోని కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకం, అనంతరం ఆస్థానం నిర్వహించారు. ఈ సందర్భంగా టిటిడి ఏర్పాటు చేసిన వన భోజనంలో వివిధ రకాల రుచికరమైన వంటకాలను భక్తులకు వడ్డించారు. శ్రీవారి వనభోజనాలు భక్తులను విశేషంగా





ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మీ, ఏఈవో గోపినాథ్, సూపరిండెంట్ ముని బాలకుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు కిరణ్ కుమార్ రెడ్డి, ధనశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై ఎపిఎమ్ఎఫ్ నిరంతరం పోరాటం

ప్రజా భూమి గాజువాక




ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ చేస్తుందని సంఘం ప్రతినిధులు అన్నారు. మంగళవారం విశాఖ నగరంలో జరిగిన విశాఖ జిల్లా మహాసభలో పత్రిక, మీడియా జర్నలిస్టులు, యూట్యూబ్ న్యూస్ జర్నలిస్టు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టు హెల్త్ కార్డులు లేక పోవటం వలన సమాజానికి నిస్వార్థ సేవలు అందిస్తున్న జర్నలిస్టులకు వైద్య సదుపాయం అందటం లేదని, ఆర్థిక సమస్యలతో సతమాతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి యూట్యూబ్ జర్నలిస్టులు గతంలో పత్రిక ఛానల్లో విధులు నిర్వహించిన వారేనని సమాజ హితవు కోరి యూట్యూబ్ జర్నలిస్టులు గా ప్రజాసమస్యలు వెలికి తీసి, పరిష్కారానికి కృషి చేస్తున్నామని జై యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జర్నలిస్ట్ యూవిరావ్ అన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులకు సమావేశానికి హాజరైన అతిధులు సత్కరించారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వజ్రోత్సవాలు ప్రారంభం

ప్రజా భూమి గాజువాక



రాజ్యాంగం ఆమోదించబడి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గాజువాక బిజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో గాజువాక తహసీల్దారు కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సి మోర్చా రాష్ట్ర నాయకులు ములకలపల్లి ప్రకాష్ మాట్లాడుతూ 1949 నవంబరు నెల 26 న భారత దేశ రాజ్యాంగం ఆమోదించబడిందని అన్నారు. నేటికి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని డిల్లీ లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము,ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?ర్ , స్పీకర్ ఓంబిల్లా రాజ్యాంగం విశిష్టతను వివరిస్తూ ప్రసంగించారని అన్నారు. విశిష్ట అతిథి కొల్లు దేముడు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయాలని కోరారు. నరసింగరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నేటి నుండి సంవత్సరం పాటు " సంవిధాన్ దివస్ " వజ్రోత్సవాలను దేశ వ్యాప్తంగా నిర్వహించాలని పిలుపునిచ్చారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు,కొల్లి. మనోహర్, పి.నాగేశ్వరరావు,రంగనాయకులు,బివికె ప్రిన్సిపాల్ కృష్ణ,రవిశంకర్,బొత్స జగదీష్,కృష్ణారెడ్డి, రాజశేఖర్,రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టు చప్పుడు కాకుండా నాటు సారా తయారు చేస్తున్న కేంద్రాలపై ఉక్కు పాదం మోపిన కుక్కునూరు పోలీస్

ప్రజాభూమి కుకునూరు

పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు యొక్క ఆదేశాల మేరకు బుధవారం నాడు కుక్కునూరు సిఐ ఎం రమేష్ బాబు మరియు వారి సిబ్బందితో కుక్కునూరు మండలం సీతారాం నగరం గ్రామ శివారులో కిన్నెరసాని నది ఒడ్డున నాటు సార తయారు స్థావరాలపై దాడి చేశారు ఈ దాడిలో సుమారు 1200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు 20 లీటర్ల సారా మరియు సారా తయారీకి ఉపయోగించే అల్యూమినియం సామాన్లు మరియు ప్లాస్టిక్ డ్రమ్ములను స్వాధీనపరుచుకున్నారు ఈ సందర్భంగా కుక్కునూరు ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ పచ్చని ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు అనారోగ్యం కలగజేసే నాటు సారా తయారు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నాటు సారా తయారీ మరియు అమ్మకం దారుల యొక్క సమాచారాన్ని డయల్ 112 గాని కుక్కునూరు ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 94407 96608 సమాచారం అందజేయాలని సమాచారం అందుకున్న వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఇన్స్పెక్టర్ తెలిపారు





# పాఠశాల విద్యార్థులకు తిథి భోజన ఏర్పాటు

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లె పట్టణంలోని తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని బుధవారం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శనగల రాజశేఖర్ విద్యార్థులకు కార్తీక వనభోజనం ఏర్పాట్లు చేశారు. విద్యార్థులకు పాయసం, ఫ్రై రైస్, పండ్లతో కూడిన తిథి భోజనం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివమునెమ్మ, ముఖ్య అతిథిగా విచ్చేసిన టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, ఎస్టీయు కడప జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ రెడ్డి, పాఠశాల చైర్మన్ బుజ్జి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రామముని రెడ్డి మాట్లాడుతూ పేద పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషదాయకమని, సామాజిక సేవాస్ఫూర్తి ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు శివమునెమ్మ మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషదాయకమని విద్యార్థులు విజ్ఞానంతో పాటు ఆరోగ్యరీత్యా మంచి ఆహారం తీసుకుంటూ ఉండాలని సూచించారు. ఎస్టీయు కడప జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధనతో పాటు సేవా తత్పరత అలవర్చుకోవడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. పాఠశాల చైర్మన్ బుజ్జి తిథి భోజన దాతని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, వాణి, బాబు తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యనమల కృష్ణుని పరామర్శించిన: ముదునూరి

ప్రజాభూమి శంఖవరం :



తుని నియోజకవర్గ వైసిపి నేత యనమల కృష్ణుడికి ఇటీవల ప్రమాదవశాత్తు చేతికి గాయం కావడంతో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళీ కృష్ణంరాజు బుధవారం తునిలో యనమల నివాసంలో కలిసి పరామర్శించారు. చేతికి తగిలిన గాయం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇరువురు తమనియోజకవర్గాల్లో రాజకీయ పరిస్థితులపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా ముదునూరి ప్రజాభూమి తో చరవాణిలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నిరంకుశంగా వ్యవహరిస్తుందని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైయస్సార్సీపి కార్యకర్తలపై దాడులు,తప్పుడు కేసులు, బనాయించి వేధిస్తున్నారనివిమర్శించారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైసిపి కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తే సహించేది లేదని, కార్యకర్తలకు తాను అండగా నిలుస్తానని ముదునూరి తెలిపారు.

# కోటనందూరు పోలీసు స్టేషన్లో వార్షిక తనిఖీ

## పని తీరుపై పెద్దాపురం డీఎస్పీ సంతృప్తి




ప్రజా భూమి కోటనందూరు

పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు కోటినందూరు పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ నిర్వహించారు. అన్ని రికార్డులను పరిశీలించిన డీఎస్పీ స్టేషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ పై పలుసూచనలు చేసారు. తుని రూరల్ సీఐ చెన్నకేశవ రావు,సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు

ప్రజాభూమి



## తుఫాను హెచ్చరికల నేపథ్యంలో వరి పంట కోతలు చేపట్టవద్దు.
### మండల వ్యవసాయ అధికారి డి.ముత్యాలరావు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



రానున్న ఐదు రోజులపాటు తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో వరి సాగు చేసిన రైతులుపంట కోతలు చేపట్టకుండా, కోసిన పంటను జాగ్రత్త చేసుకోవడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని మండల వ్యవసాయ అధికారి డి. ముత్యాలరావు సూచించారు. మండలంలోని లక్ష్మదుగూడెం, దొరమామిడిలలో బుధవారం మండల వ్యవసాయ అధికారి డి.ముత్యాలరావు ఆధ్వర్యంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల విస్తరణ కార్యక్రమం పొలం పిలుస్తుంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ 2024 సీజన్ సంబంధించి వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయని, రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మాత్రమే ధాన్యం అమ్మకం చేయాలని తెలిపారు. ప్రస్తుతం తుఫాను హెచ్చరికల నేపథ్యంలో వరి సాగు చేసిన రైతులు ఐదు రోజులపాటు కోతలు నిలుపుదల చేయాలని, ఇప్పటికే కోసిన వరి పంట పనల మీద గాని, ధాన్యం రాశుల మీద గాని, ధాన్యం కళ్ళల్లో ఉన్నట్లయితే గనుక రైతులు సురక్షితమైన ప్రదేశాలకి తీసుకువెళ్లి భద్రపరచాలని, ధాన్యం రాశుల మీద ధాన్యం తడవకుండా బరకాలు కప్పాలని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి వరి పంటలను పరిశీలించి తగిన సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సహాయకులు కుసుమ, మౌనిక మరియు గ్రామ రైతులు హాజరైనారు.

## కె కోట డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం

ప్రజా భూమి, కామవరపుకోట





నేడు కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు అధ్యక్షతన కళాశాలలో ఏర్పాటు చేసిన "కంప్యూటర్ ల్యాబ్ మరియు డిజిటల్ క్లాస్ రూమ్" ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల సి.పి.డి.సి సెక్రటరీ గూడపాటి కేశవరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు తో కలిసి ప్రారంభించారు. విద్యార్థులకు సాధారణ విద్యతో పాటు సాంకేతిక విద్యా పరిజ్ఞానం ఎంతైనా అవసరమని ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు పేర్కొన్నారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన జంగారెడ్డిగూడెం సి.ఎస్.టి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ ప్రసాద్ బాబు ప్రసంగిస్తూ దాతల సహకారంతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు సంతోషదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు కొరకు సహకరించిన దాతలు జి కేశవరావు, వీర రాఘవయ్య, జె బాబ్జి, ఎన్నంశెట్టి రాంబాబు , ఆర్ కౌశిక్, జి సమీరా లకు ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయబాబు కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సి పి డి సి సెక్రటరీ జి కేశవరావు, మెంబర్స్ వి.మధు, కె.సురేష్,వీరరాఘవయ్య, రాజారావు, శ్రీనివాసరావు అధ్యాపకులు ఎం.మల్లేశ్వరరావు, డాక్టర్ జి శ్రీనివాసరావు, ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, విజయ్ కృష్ణ, ఉమ, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు అందరూ వినియోగించుకోవాలి
### – టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామమూర్తి

ప్రజాభూమి, టి.నరసాపురం.



తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అందరూ వినియోగిం చుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జయవరపు శ్రీరామ మూర్తి అన్నారు బండివారిగూడెం లో జరిగిన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100రూపాయలు కట్టి 2సంవత్సరాలకు సరిపడా సభ్యత్వం తీసుకుంటే ఇన్సూరెన్స్ తో పాటు ఐదులక్షల రూపాయల ప్రమాదభీమాతో పాటు నిరుపేద పిల్లలకు యన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్యను అందిస్తారని దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా చేయనివిధంగా కార్యకర్తల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని కార్యకర్తల సంక్షేమ నిధి కన్వీనర్ నారా లోకేష్ నిరంతరం కార్యకర్తల కష్టాల్లో భాగస్వామ్యం అయి పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులలా చూసుకుంటారని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ టిడిపి అధ్యక్షుడు నాయుడు రామకృష్ణారావు గౌడ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండపల్లి రవి ,బండివారిగూడేం సర్పంచ్ నాళం కాశీ మరియు జోనుబోయిన దుర్గారావు పాల్గొన్నారు...

## వ్యాపారస్తులు హమాలీల మధ్య కుదిరిన రేట్లు ఒప్పందం.

ప్రజాభూమి, వేలేరుపాడు.

వేలేరుపాడు మండలంలో వ్యాపారులకు, హమాలీలకు మధ్య ముఠా రేట్ల ఒప్పందం కుదిరినట్లు సిపిఐ మండల కార్యదర్శి బాడిస రాము తెలిపారు. వేలేరుపాడు సిపిఐ కార్యాలయంలో బాడిస రాము అధ్యక్షతన బుధవారం ఏఐటీయూసీ అనుబంధ సంఘం హమాలి యూనియన్ సమావేశం నిర్వహించారు. వేలేరుపాడు వ్యాపారస్తులు, హమాలిలీ మధ్య ముఠా రేట్ల ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సమావేశంలో కుదిరిన ఒప్పందం ప్రకారం ఆఫరాలకి క్వింటాల్ కి లోడింగ్ కాటా 130 రూపాయలు, జనములు కాటా లోడింగ్ 120 రూపాయలు,పత్తి తొక్కుడు కాటా లోడింగ్ 120 రూపాయలు, మొక్కజొన్నలు క్వింటాల్ కు కాటా లోడింగ్ 35 రూపాయలు,ఎరువుల బస్తాలుఅన్లోడింగ్ బస్తాకి ఏడు రూపాయలు, ధాన్యం కాటా లోడింగ్ అన్లోడింగ్ 21 రూపాయలు, వేరుశనగ బస్తాకి కాటా లోడింగ్ 40 రూపాయలు, మిర్చి బస్తా లోడింగ్ 35 రూపాయలు, ఈ విధంగా రేట్లు మాట్లాడుకుని 2024 నుండి 2027 జనవరి వరకు ఈ రేట్లు కొనసాగే విధంగా ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని రాము వివరించారు. ఈ సమావేశంలో వ్యాపారస్తులు గోపాల కృష్ణ, శాఖమూరి సురేష్, పాలడుగుల సురేందర్, పసుమర్తి విజయ్ కుమార్, ఆటపాకల పాపారావు, ఇందూరి సీతయ్య, కోటిపల్లి ముత్యాలరావు, కొల్లూరి ప్రసాద్, ముఠామేస్త్రిలు తొర్లుకుంట హనుమంతరావు, సూరిబాబు, శ్రీను, నాగేశ్వరావు, నిమ్మగడ్డ వెంకటేష్, చలకోటి సత్యనారాయణ, దొంతు రమేష్, జొన్నాదుల ప్రసాద్, బేతి సుధాకర్, గొడ్ల లక్ష్మయ్య, తెల్లం సత్తిబాబు, క్రాంతి, రుద్రం కోట శ్రీను, లక్ష్మణరావు, మంగారావు, తదితరులు పాల్గొన్నారు.



## తుఫాను ప్రకటనతో రైతులు ఇక్కట్లు :చింతలపూడి మండలంలో ఎక్కడ దాన్యం అక్కడే

### కన్నీటి పరమతం అవుతున్న రైతన్నలు.
### దళారుల ఇష్టానుసారం రాజ్యం

ప్రజా భూమి ప్రతినిధి, చింతలపూడి.



కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా రాష్ట్రంలోని రైతులు ఎక్కడ ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో పండించిన ధాన్యాన్ని సేకరించి 24 గంటల్లోపే రైతులు అకౌంట్లో జమ చేస్తుంటే. చింతలపూడి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు మాత్రం రైతులకు ఏమాత్రం న్యాయం జరగట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతులు ఎంతో కష్టపడి ధాన్యం పండిస్తే ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాటా వేయటానికి కూలీలు లేక అవస్థలు పడుతున్న పరిస్థితి, దాన్ని కొనుగోలు కేంద్రాల్లో కూలీలు లేక దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అంటూ ఆవేదన చెందుతున్న రైతులు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు లేక వాతావరణం భయంతో , కాటాలు వేసుకుంటానికి కూలీలు అందుబాటులో లేక దళారులను ఆశ్రయిస్తే దళారులు 1650 రూపాయలు చెల్లిస్తున్నారు అని ఆవేదన చెందుతున్న రైతులు.రైతులు పండించిన ధాన్యాన్ని వారి కళ్ళముందే అమ్ముతూ రైతులు అకౌంట్లోనే జమ చేసేటట్టు ఏర్పాటు చేసి దళారులకు నచ్చిన రైస్ మిల్లుకు తరలిస్తున్న పరిస్థితి.రైతు రెండు టన్నులు ధాన్యాన్ని పండిస్తే ట్రక్ షీట్ మాత్రం1600 వందల కేజీలకు మాత్రమే ట్రక్ షీట్లు తీస్తున్న పరిస్థితి మిగిలిన 400 కేజీలు దళారులు తీసుకుంటున్న పరిస్థితి. ఈ ఒప్పందానికి రైతులు సిద్ధమైతే మాట్లాడినంత సేపట్లో లారీ –గోని సంచులు మరియు కూలీలు ధాన్యం రాశుల దగ్గర కాపలాకాస్తున్న పరిస్థితి. దళారులు మాత్రం రైతు భరోసా కేంద్రాల్లో మరియు రైస్ మిల్లర్స్ తో ఒప్పందాలకుదురుకొని రైతుల కళ్ళముందే ముందే దోపిడీ చేస్తున్న పరిస్థితి అయినా నిమ్మకున్న రైతులు.అధికారులు పర్యవేక్షణ లేక ప్రభుత్వానికి ఎంతో నష్టం జరుగుతుందని చింతలపూడి మండలంలో మూడు రైస్ మిల్లులు పెట్టుకొని చింతలపూడి రైస్ మిల్లులు కాదని 50 నుంచి 70 కిలోమీటర్లు ఉన్న రైస్ మిల్లులకు ధాన్యాన్ని పంపిస్తుంటే రవాణా చార్జీలు 6500 చెల్లించవలసిన రవాణా చార్జీలు 17000 వేలునుంచి 18000 వేలు రూపాయలు చెల్లిస్తున్న పరిస్థితి ఏర్పడిందని.

చింతలపూడి మండలంలో సుమారుగా రోజుకు 30 లారీలు లోడ్ అవుతే ఒక్కొక్క లారీకి కి అదనపు రవాణా చార్జీ 12000 వేల రూపాయలు అంటే 30 లారీలకు మూడు లక్షల అరవై వేల రూపాయలు(3,60000) ప్రభుత్వానికి భారం పడుతుంది అంటే ఒక నెలకు ఒక కోటి 8 లక్షల రూపాయలు ప్రభుత్వానికి భారంజిల్లా అధికారులు వీటిపై పర్యవేక్షణ పెంచి రైతులకు మరియు ప్రభుత్వానికి మేలు చేస్తే బాగుంటుందే అని అంటున్న రైతన్నలు

చింతలపూడి మండలంలోని చింతలపూడి, సమిటివారి గూడెం, మల్లయ్యగూడెం, పోతునూరు, రాఘవపురం ,ఎండపల్లి ,శివాపురం , భరోసా కేంద్రాల్లో రోజుకి ఎన్ని లారీలు లోడ్ అవుతున్నాయో ఆర్బికే కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందికే తెలియని పరిస్థితి, సాయంత్రం అవ్వగానే ట్రక్ షీట్లు నాకు ఇవ్వాలి నాకు ఇవ్వాలని దళారులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చిట్టుముడుతున్నారు. ఏది ఏమైనా తుఫాను ప్రకటనతో రైతులు నానా కష్టాలు పడవలసిన పరిస్థితి నెలకొంది.

## బ్రాందీ షాపు వద్దంటూ నినదించిన మహిళలు

**- కలెక్టర్ చొరవతో కదిలిన ఎక్సైజ్ యంత్రాంగం - మూడు రోడ్ల కూడలిలో మద్యం షాపా సిగ్గు సిగ్గు**





ప్రజా భూమి, కామవరపుకోట

నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే స్థానిక చెక్పోస్ట్ సెంటర్లో బ్రాందీ షాపు ఏర్పాటును వద్దంటూ స్థానిక మహిళలు నినదించారు. ఇప్పటికే ఇక్కడ బ్రాందీ షాపు ఏర్పాటును నిలుపుదల చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి టీవీఎస్ రాజు ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఫిర్యాదు చేయడం జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన అంబికా వైన్స్ షాప్ నెంబర్ 49 వద్దకు బుధవారం ఉదయం ఎక్సైజ్ అధికారులు వస్తున్నారని సమాచారం తెలియడంతో పెద్ద ఎత్తున మహిళలు, యువకులు, స్థానికులు చేరుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎక్సైజ్ సీఐ అశోక్ స్థానికుల నుండి వివరాలను, అభ్యంతరాలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇప్పటికే తరచూ ప్రమాదాలకు గురవుతున్న మూడు రోడ్ల కూడలిలో బ్రాందీ షాపు ఏర్పాటు చేయటం సిగ్గుచేటని నినదించారు. అలాగే ఈ ప్రాంతంలో కనకదుర్గమ్మ తల్లి ఆలయం, శాంతి ఒకేషనల్ కాలేజీల్తో పాటు నిత్యం రద్దీగా ఉండే ఏలూరు జంగారెడ్డిగూడెం రహదారి మరియు చింతలపూడి కామవరపుకోట రహదారికి చేరువలో నిబంధనలకు విరుద్ధంగా ఈ షాప్ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రమాదకరంగా ఉన్న ఈ మద్యం దుకాణంను వేరొక చోటకి మార్చుకోవాలని ఎక్సైజ్ సీఐకు విన్నవించారు. అభ్యంతరకరంగా ఉన్న ఈ షాపును మార్పు చేయనట్లయితే ఉద్యమిస్తామని ఆందోళన చేశారు. మద్యం దుకాణానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎక్సైజ్ సీఐ అశోక్ స్పందిస్తూ ప్రజల నుండి వివరాలు సేకరించడం జరిగిందని, ముందుగా ఈ షాప్ తో పాటు సమీపంలో ఉన్న మరో రెండు షాపులను కూడా వేరే ఒక చోటకి మార్చుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు యువకులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల సమస్యల పై జలవనరుల శాఖ మంత్రినీ కలిసిన టిడిపి నాయకులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



పోలవరం సమస్యల గురించి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును అమరావతి సచివాలయంలో వి.ఆర్.పురం మండల టిడిపి నాయకులు బుధవారం కలిసి వివిధ గ్రామాల్లో నిర్వాసిత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దేవాంగ సాధికారిక సమితి రాష్ట్ర అధ్యక్షులు బీరక ప్రసాద్ ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్యప్రకాశరావు సమక్షంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, నిర్వాసితులను కలుపుకొని మంత్రినీ కలిశారు. వి.ఆర్.పురం బిసి కాలని గ్రామంలో రెవెన్యూ సమస్య వల్ల పోలవరం ముంపులో 209 స్ట్రక్చర్స్ గురించి. కొప్పలి, జల్లివారి గూడెం గ్రామంలో పోలవరం ప్రాజెక్టు ముంపుకు గురవుతున్న భూమికి, ఆర్ అండ్ ఆర్ సమస్యల గురించి వివరించారు. రామవరం గ్రామంలో 2022 వ సం " లో ఆర్ అండ్ ఆర్ సర్వే చేసినప్పుడు ఆ గ్రామంలో మొత్తం కుటుంబాలు 276 వాటిలో 166 కుటుంబాలను సర్వేలో తీసుకోవడం జరిగింది. 110 కుటుంబాలు సర్వేలోకి రాలేదు. వాటి గురించి కూడా మంత్రి నిమ్మల రామా నాయుడుతో వివరించడం జరిగింది. వీటన్నిటి సమస్యల మీద జల వనరుల శాఖ మాత్యులు వెంటనే స్పందించి సానుకూలంగా సమస్యల గురించి స్పందించారు. ఈ సమస్యలన్నిటిని త్వరలోనే కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారమయ్యే విధంగా చూస్తానని హామీ ఇవ్వటం జరిగింది అలాగే నేనే స్వయంగా మీ ముంపు ప్రాంతాలను పర్యటిస్తాని చెప్పడం జరిగింది. ఈ విషయంలో మంత్రి నిమ్మల రామానాయుడు కు టిడిపి పార్టీ నాయకులు/నిర్వాసితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బింగి విష్ణుమూర్తి, మోదుగు వెంకన్నబాబు, మడకం రాజు, గొర్రె వెంకటేశ్వర్లు, గొర్రె సీతారాములు, జల్లి బాబురావు, జల్లి బిక్షం, జల్లి సత్యనారాయణ, మడివి వీర్రాజు, మినప రమేష్, సోయం చిన్న గంగరాజు, కొమరం రాంబాబు, జల్లి లక్ష్మణ్, జల్లిసింధు బాబు, జల్లి సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన స్వాముల భిక్షా కార్యక్రమం

ప్రజాభూమి,కామవరపుకోట



కామవరపుకోట స్థానిక వీరభద్ర స్వామి వారి ఆలయంలో ఏర్పాటుచేసిన స్వాముల భిక్షా కార్యక్రమం బుధవారంతో ముగిసింది. శ్రీ వీరభద్ర స్వామి అన్నదాన కమిటీ ఫ్రెండ్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో గత 46 రోజులుగా అయ్యప్ప, భవానీ,శివ,గోవింద, హనుమాన్ మాలాధారణ చేసిన స్వాములకు భిక్షలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అన్నదాన కమిటీ చైర్మన్ కడిపి పాపారావు మాట్లాడుతూ 46 రోజులుగా స్వాములకు ఏర్పాటుచేసిన భిక్షా కార్యక్రమాలకి సహకరించిన గురుస్వాములకు, భవానీలకు, ముఖ్యంగా దాతలకు అన్నదాన కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. అన్నదాన కమిటీ తరపున చేపట్టిన ఈ కార్యక్రమానికి ఇతర దేశాలలో ఉన్న కామవరపుకోట వాసులు బిక్షలు ఏర్పాటు చేయడం వారికి మన ప్రాంతం పట్ల ఉన్న అభిమానం, అయ్యప్ప స్వామి పట్ల ఉన్న భక్తిని తెలియజేస్తుందని అన్నారు. దీక్ష పరిపూర్ణం చేసుకుని అయ్యప్ప యాత్రను దిగ్విజయంగా పూర్తి చేయాలని పాపారావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మారం రమేష్, వీరమల్ల మధు, మద్దిపోటి నాగేశ్వరరావు రాంబాబు, నండూరి ప్రభాకర్, నండూరి భాను, మున్నంగి శ్రీనివాస్, కానూరు సతీష్, గాదాపు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల మహాసభ జయప్రదం చేయండి



ప్రజాభూమి, వేలేరుపాడు.

నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 10వ తేదీన వేలేరుపాడులో నిర్వహించనున్న నిర్వాసితుల మహాసభను జయ ప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాముతెలిపారు. వేలేరుపాడు సిపిఐ కార్యాలయంలో బుధవారం పిట్టా ప్రసాద్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ విలీన ఏడు మండలాల నిర్వాసితులతో ఈ మహాసభ జరుగుతుందన్నారు. ఏళ్ల తరబడి నిర్వాసిత సమస్యలు పరిష్కరించని ప్రభుత్వాలకు ఈ మహాసభతో కనువిప్పు కలగాలన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వ టంలో, గిరిజనులకు భూమి ఇవ్వటంలో, పునరావాసం కల్పిం చడంలో, స్ట్రక్చర్ వ్యాల్యూలో జరిగిన అవకతవకలపై భవి ష్యత్తులో ప్రభుత్వాలు పోరాటాలు ఎదుర్కోక తప్పదన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసి తులను ప్రభుత్వాలు అనేక ఇబ్బందులు గురి చేస్తున్నాయన్నారు. ప్రతి నిర్వాసితుడికి న్యాయం జరగాలనే ఉద్దేశంతో మహాసభ నిర్వ హిస్తున్నామన్నారు. ఈ మహాసభకు అధిక సంఖ్యలో నిర్వా సితులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కారం దారయ్య, పిట్టా వీరయ్య, కురిమేళ్ళ వెంకటేశ్వరరావు, బంధం నాగేశ్వరావు, మడివి కామయ్య, పెర్ల వెంకటేశ్వరరావు, పిట్టా జయ తదితర నాయకులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పై అవగాహనా సదస్సు



ప్రజాభూమి, వి.ఆర్.పురం

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు బుధవారం ఒక ప్రకటనలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక అద్వకేట్లు దర్మల లక్ష్మీనారాయణ, మడివి రవితేజ విచ్చేసి తమ అమూల్యమైన సూచనలు, సలహాలు అందించారు. అద్వకెట్ డి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సోషల్ మీడియాను ఉపయ్యోగించేటప్పుడు తగిన జాగ్రత్తలతో వ్యవహరించాలని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తు అనవసర విషయాల్లో జోక్యం చేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం– 2000 ప్రకారం నేరస్తులకు ఎలాంటి శిక్షలు ఉంటాయి అనే అంశంపై వివరించారు. మరొక అద్వకెట్ మడివి రవితేజ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో యువత సోషల్ మీడియా భ్రమలో పడి తమ విలువైన జీవితాలను చేజేతులారా నాశనం చేసుకుంటున్నారు, కావున విద్యార్థులు బాధ్యతాయుతంగా ప్రవర్తించి తమ జ్ఞానాన్ని మంచి భవిష్యత్తు కోసం ఉపయోగించుకోవాలన్నారు. ఇతరులను భాదించే విధంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టి అనవసరంగా శిక్షకు గురి కావద్దన్నారు. సైబర్ క్రైమ్ వలన చాలామంది ఆర్థికంగా నష్ట పోతున్నారని కావున జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియాకు సంబందించి ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా వాటిని ఎదుర్కొని నిలబడాలని, ఎటువంటి అగాయిత్యాలకు పాల్పడవద్దన్నారు. ఏదైనా సమస్య వచ్చినపుడు తమను సంప్రదించినట్లయితే తగిన సూచనలు, సలహాలు ఇచ్చి తమవంతు కృషి చేస్తామన్నారు. సైబర్ నేరాల బారిన పడితే 1930 నెంబర్ కు కాల్ చేసి పిర్యాదు చెయ్యవచ్చున్నారు. అనంతరం అతిధులు లక్ష్మినారాయణ, రవితేజలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్, అధ్యాపకులు జి.వెంకట్రావు, ఆర్.సిహెచ్ నాగేశ్వరరావు, కె. శకుంతల, జి. హారతి, కె. శైలజ, కె. శ్రేదేవి, కె. శ్రీలక్ష్మి, జి.సాయికుమార్, ఎన్. రమేష్,బి. శ్రీనివాసరావు, పి. సుభద్ర, ఎస్.మూర్తి, వి. శీనయ్య, సంగం నాయుడు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# కాకినాడ ఐడీఎల్ డిగ్రీ కాలేజీతో ఒడిగోస్ ఎం.ఓ.యు

ప్రజాభూమి, కాకినాడరూరల్

కాకినాడ విద్యుత్ నగర్ ఐడీఎల్ డిగ్రీ కాలేజీలో ఒడిగోస్ ఎంఓయూ ఒప్పంద సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ఐడియల్ డిగ్రీ కాలేజీ కంప్యూటర్ సైన్స్ హెచ్ఓడి జీవన్ కాంత్ అధ్యక్షత వహించ గా ముఖ్య అతిధులు గా ఐడియల్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డా.సత్యనారాయణ, అకాడమిక్ డైరెక్టర్స్ రంజిత్, వాసు, వైస్ ప్రిన్సిపాల్ కామరాజు, ఒడిగోస్ మేనేజింగ్ డైరెక్టర్స్ వార వినోద్,వార సత్యనారాయణ పాల్గొని ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.సత్యనారాయణ మాట్లాడుతూ ఒడిగోస్ తో ఎంఓయూ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అని తెలియజేసారు. మేనేజింగ్ డైరెక్టర్స్ వార వినోద్ మరియు వార సత్యనారాయణ మాట్లాడుతూ



మారుతున్న సంకితేక వ్యవస్థలో కంపెనీల యొక్క అవసరానికి తగ్గినట్టుగా విద్యార్థులను తయారుజేస్తున్న ఒడిగోస్ అధికారికింగా ఐడియల్ డిగ్రీ కాలేజీ విద్యార్థులకి ఫుల్ స్టాక్,యూఐ, యూక్సకోర్సెస్ మీద ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలు చూపించుటకు గాను ఎంఓయూ ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషంగా ఉందని తెలియజేసారు. ఒడిగోస్ మీద నమక్కం ఉంచి ఎంఓయూ చేసిన ఐడియ ల్ డిగ్రీ కాలేజీ డైరెక్టర్స్ రంజిత్, వాసు, ప్రిన్సిపాల్ డా.సత్యనారాయణ హెచ్ ఒడి జీవన్ కాంత్ కు కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులు సరి అయ్యిన పద్ధతిలో నేర్చుకుంటే కేవలం 4 నెలలో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీస్ ప్లేసెమెంట్స్ చూపించడం జరుగుతుందని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఒడిగోస్ ఫౌండర్స్ మేరీ జ్యోతి, మేనేజర్స్ శిరీష, లారా, కో-ఆర్డినేటర్స్ మౌలిక,రామ,పద్మ, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఎంఓయు చేసుకున్న ఒడిగోస్ ని సి.వై.ఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డా.మూర్తి రాజు ప్రత్యేకముగా అభినందించారు.

## అట్టహాసంగా సప్తగిరి హ్యాచరీస్ అధినేత పెదబాబు జన్మదిన వేడుకలు

### - ఆపద్బాంధవుడికి బెస్ట్ విషెష్

ప్రజా భూమి తుని




సత్తి సూర్యనారాయణ రెడ్డి.తొండంగి మండలం కోన ప్రాంతవాసులు ముద్దుగా పెదబాబు అంటుంటారు.పుట్టిందీ రావులపాలెం ప్రాంతమయినా హ్యాచరీ రంగంలో ఆసక్తి చూపిన పెదబాబు ఇందుకోసం తొండంగి మండలంలోని తీర ప్రాంతాన్ని ఎంచుకున్నారు.సప్తగిరి హ్యాచరీని స్థాపించి ఆ రంగంలో అప్రహిత జైత్రయాత్ర కొనసాగించి హ్యాచరీస్ రారాజు అనిపించుకున్నారు.ఆక్వారంగ సామ్రాట్ గా వెలుగొందుతూ యువ శ్రామిక వేత్తలకు మార్గనిర్దేశుకులయిన పెదబాబు ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపారు.కోనలో ఏ పల్లెను కదిపినా మా పెదబాబు అని అమితమైన ప్రేమాభి మానాలు కురిపిస్తారు . ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆపద్బాంధవుడిగా నేనున్నానని భరోసా ఇవ్వ డమే కాదు అన్నార్తులు కుదుటపడేలా ఆర్థిక దన్ను ఇచ్చే దయాగుణశీలి సత్తి పెదబాబు. .ఇవాళ శ్రీరామపురంలోని సప్తగిరి హ్యాచరీస్ పెదబాబు జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పారిశ్రామికవేత్తలు, అభిమానులు శ్రేయో భిలాషుల ఆనందోత్సవాల మధ్య కేక్ కట్ చేసిన పెద బాబును గజమాలతో సత్కరించారు.సీనియర్ తెలుగు దేశం నేత యనమల రాజేష్... పెదబాబుకు బర్డే శుభాకాంక్షలు తెలిపారు.

## గొల్లప్రోలు చేరుకున్న మహా పాదయాత్ర

ప్రజాభూమి, గొల్లప్రోలు



కాత్రేనికోన మండలం పల్లం గ్రామం నుండి ప్రారంభించిన మహా పాదయాత్ర బుధవారం గొల్లప్రోలు చేరుకుంది. కోలా మీరయ్య స్వామి ఆధ్వర్యంలో సుమారు 1500 మంది భక్తులు ఈనెల 25న పల్లం గ్రామం నుండి అన్నవరం సత్యనారాయణ స్వామిని దర్శించుకునేందుకు ప్రారంభించిన పాదయాత్ర బుధవారం గొల్లప్రోలు చేరుకుంది. ఈ పాదయాత్రలో మగసాని దిబ్బ, బులుసు దిబ్బ, సిరియానం, యానాం, కాకినాడ, కొత్తపాలెం, భైరవపాలెం, గాడి మొగ తదితర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. స్వామివారి రథం ఊరేగిస్తూ పెద్ద ఎత్తున మహిళలు భజన గీతాలు ఆలపిస్తూ పాదయాత్ర కొనసాగించారు. కాగా గత 8 సంవత్సరాల నుండి తాము అన్నవరం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు గురువు మీరయ్య స్వామి తెలిపారు.

## 8న సాగునీటి సంఘాలకు ఎన్నికలు

ప్రజాభూమి,గొల్లప్రోలు



గొల్లప్రోలు మండల పరిధిలోగల సాగునీటి వినియోగదారుల సంఘాలకు డిసెంబర్ 8న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కెవివి సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గొల్లప్రోలు పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లో గల 20 సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిమిత్తం డిసెంబర్ 5న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు.8న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సత్యనారాయణ వివరించారు.

## కేంద్ర మంత్రిని పరామర్శించిన బిజెపి నాయకులు

ప్రజాభూమి, గొల్లప్రోలు




కేంద్ర గనులు, బారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనువాస్ వర్మను గొల ప్రోలుకు చెందిన పలువురు బిజెపి నాయకులు పరామర్శించారు. శ్రీనివాస్ వర్మకు పితృ వియోగం కలగడం తో భీమవరం వెళ్లి ఆయనను పరామర్శించారు. కేంద్ర మంత్రిని పరామర్శించిన వారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లు,గండి కొండలరావు, దాట్ల వెంకట సూర్యనారాయణ రాజు,గొల్లప్రోలు టౌన్ చిట్టా మధు,కోకన్వీనర్ వాసంశెట్టి శ్రీనువాసురావు, అడబాల వీరమోహనరావు,కొమ్మినేని భద్రారావు, తదితరులు పాల్గొన్నారు.

## తుపాన్ హెచ్చిరికలతో రైతులను అప్రమత్తం చేస్తున్న మండల వ్యవసాయ శాఖ అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలంలోని పేరవరం, భద్రవరం, లింగంపర్తి గ్రామాలను మండల వ్యవసాయం శాఖ అధికారి బి జ్యోతి పర్యటించి తుపాన్ హెచ్చిరిక కారణంగా ప్రస్తుతం కోత కోసి పొలంలో ఉన్న వరి పనలను కుప్పలుగా వేసుకోమని రైతులకు బుధవారం తెలిపారు. ఆరబెట్టి ఉన్న వరి ధాన్యం దగ్గరలో ఉన్న మిల్లునకు పంపాలని లేదా సురక్షిత ప్రాంతంలో బరకాలు కప్పుకుని నిల్వ చేసుకోమని రైతులకు తెలిపారు . వరి కోతలు కొన్ని రోజులు వాయిదా వేసుకోమని మరియు ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. పంట పొలాల్లో నిలిచే అదనపు నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలని రైతులకు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల వ్యవసాయ సిబ్బంది పంట పొలాలను సందర్శించి రైతులకు భారీ వర్షాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి వివరించారు .



## నాయి బ్రాహ్మణులు ఐక్యతతో ముందుకు సాగాలి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురంలొ కార్తీక వన సమారాధనలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు.పిఠాపురం పట్టణం నాయి బ్రాహ్మణులంతా ఐక్యతతో ముందుకు సాగాలని పిఠాపురం పట్టణ నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం సభ్యులు అన్నారు. మాదాపూర్ రోడ్లో గల మామిడి తోటలో నాయి బ్రాహ్మణ కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు.సంఘ సభ్యులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు అంతా కలిసి మండల స్థాయి నుండి నియోజకవర్గ, జిల్లా రాష్ట్ర స్థాయి వరకు సంఘాలను బలోపేతం చేసుకుని ఐక్యతతో పనిచేసి మన హక్కులను సాధించుకోవలసిన అవసరం ఉందన్నారు.సంఘాలు బలంగా పనిచేస్తేనే మన హక్కులను సాధించుకోగలమని తెలిపారు.సంఘ సీనియర్ సభ్యులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పిఠాపురం పట్టణ నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి మంగారావు,ప్రెసిడెంట్ అల్లూరి వెంకటపతి, వైస్ ప్రెసిడెంట్ కోట శివ,సెక్రెటరీ నల్లమిల్లి పవన్ కుమార్,జాయింట్ సెక్రెటరీ దత్తు క్యాషియర్ కోట సత్తిబాబు, చిక్కాల రాజేష్ దోమ్మాడ నగేష్, ద్రాక్షారపు రమేష్,వెదురుపాక సూర్యచంద్ర ఇతర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బదిరెడ్డి గోవిందు బాబు ఆధ్వర్యంలో ముద్రగడ పద్మ నాభరెడ్డి ని కలిసిన ఏలేశ్వరం వైసీపీ శ్రేణులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



మాజీ మంత్రి,వైసీపీ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి ని యువ నాయకుడు గిరిబాబుని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం నగర పంచాయతీ మూడో వార్డు కౌన్సిలర్,నియోజవర్గ వైసీపీ నాయకులు బదిరెడ్డి గోవిందు బాబు ఆధ్వర్యంలో సుమారు 150 మంది ఏలేశ్వరం మండలానికి చెందిన సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ కౌన్సిలర్లు,మాజీ సొసైటీ డైరెక్టర్లతో పాటు పలువురు నాయకులు ముద్రగడ పద్మనాభ రెడ్డి నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తన కలవడానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా ముద్రగడ పరిచయం చేసికున్నారు.ముద్రగడని కలిసిన వారిలో యర్రవరం సర్పంచ్ భీశెట్టి అప్పలరాజు,మర్రివీడు నానిశెట్టి సంకురమ్మ లోవరాజు,రమణయ్య పేట మాజీ ఉప సర్పంచ్ పట్టా సుబ్బారావు,సి.రాయవరం మాజీ సర్పంచ్ పలివెల రామచంద్రరావు,ఏలేశ్వరం సొసైటీ మాజీ డైరెక్టర్ సిరిపురపు రాజేష్,ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సఖిరెడ్డి బుజ్జి,సఖిరెడ్డి గాంధీ,మాజీ కౌన్సిలర్లు జువ్విన వీర్రాజు,గొడుగు నాగేంద్ర కుమార్, వాడపల్లి శ్రీను,కాకినాడ జిల్లా ఎస్సి,ఎస్టీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు రాచర్ల రమేష్,17వ ఇంచార్జి బదిరెడ్డి శీను,తూర్పు లక్ష్మీపురంకి చెందిన ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి గునుపూడి కొండబాబు,విద్యా కమిటీ చైర్మన్ ముత్యాల రాజు,సోషల్ మీడియా కన్వీనర్ గొంతిరెడ్డి సతీష్,భీశెట్టి స్వామిలతో పాటు ప్రత్తిపాడు మండలానికి చెందిన ప్రత్తిపాడు సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం, ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ,అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడు దలే చిట్టిబాబు ఉన్నారు.

## వేలంకలో ఎరికిరెడ్డి దొరబాబు నివాసంలో అయ్యప్ప స్వామి విశేష అభిషేక పూజ

ప్రజా భూమి కిర్లంపూడి



కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక గ్రామానికి ఎరికిరెడ్డి వెంకటేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడుఎరికిరెడ్డి దొరబాబు,మనమడు ఇంటి జయదేవ్ సుభాష్ నాయుడు హరిహర సుతుడు అయ్యప్ప స్వామి మాలాధారణ చేసిన సందర్భంగా స్వామివారికి ప్రీతిపాత్రమైన బుధవారం నాడు 16 రకాల ద్రవ్యాలతో,పంచామృతాలతో అయ్యప్ప స్వామివారికి విశేష అభిషేక పూజలు చేసారు.ముందుగా ప్రముఖ అర్చకులు నవీన్ భక్తి శ్రద్ధలతో దొరబాబు,లక్ష్మి దంపతులచే గణపతి పూజతో పాటు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అభిషేక పూజ వేద మంత్రాలతో,స్వామి శరణు ఘోషతో శాస్త్రోకంగా చేయించారు.ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ అభిషేక ప్రియుడైన అయ్యప్ప స్వామి మండల దీక్షలో నియమాల తోరణం కట్టి,భక్తి ఇరుముడి నెత్తిన బట్టి, పదునెట్టాంబడిని శరణు ఘోషతో అధిగమించి అయ్యప్పకు అభిషేకం చేస్తే,ఆ స్వామి అనుగ్రహించని వరమే లేదని,గంగాతరంగుడి పుత్రుడు అయ్యప్పకు విశేష ద్రవ్యాలతో అభిషేకం చేయడం వలన సకల శుభాలు కలుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు కుంచే కొండలరావు, సూర్నీడి గంగాధర్,ఎరికిరెడ్డి పోలారావు,ఎరికిరెడ్డి ప్రవీణ్, బుర్రా అబ్బాయి,కోటంశెట్టి సాయి దుర్గ,భక్తులు పడాల చక్రారావు, పడాల నాగేశ్వరరావు,ఎరికిరెడ్డి నాగ భూషణంతో పాటు పలువురు మహిళా భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి అభిషేకపూజ ఆద్యాంతం తిలకించారు.

## జగ్గంపేటలో కార్తీక వన సమారాధన



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట లో గుర్రంపాలెం రోడ్ లో పుష్కర కాలువ గట్టుమీద వెలసినటువంటి గణపతి అయ్యప్ప స్వామి సుబ్రహ్మణ్య స్వామి నాగ దేవత ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన వనసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో సూరపురెడ్డి నరేష్,రాజనాల శ్రీను,మాదారపు వీరబాబు, గోకేడ ప్రసాద్, గంధం శ్రీనివాస్,కాయల మణికంఠ, పాలెం బాబీ ఇతరులు పాల్గొన్నారు

## చిన్నింపేటలోని జీడి పిక్కలు ఫ్యాక్టరీ వెంటనే తెరిపించాలని కోరుతూ ఏలేశ్వరం లో కదం తొక్కిన కార్మికులు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం చిన్నంపేట లో ఉన్న జీడి పిక్కల ఫ్యాక్టరీని వెంటనే తెరవాలని ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు ఏలేశ్వరంలో కదం తొక్కురు. ఈ నెల 16 తేది న ఈ ఫ్యాక్టరీ ని అర్ధాంతరంగా మూసి వేశారు. చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీలో 410 మంది సుమారు కార్మికుల పని చేస్తున్నారని అందుచేత ఈ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక బాలాజీ సెంటర్లో బుధవారం మానవహారం నిర్వహించారు. కార్మికులు తొలుత తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించి అనంతరం ర్యాలీగా బాలాజీ చౌక్ సెంటర్ కు చేరుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రంగుల ఈశ్వరరావు మాట్లాడుతూ గత 12 రోజులుగా కార్మికులు అనేక విధాల ఆందోళనలు చేస్తున్న యాజమాన్యానికి కానీ ప్రభుత్వానికి కానీ చీమకుట్టినట్టు లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రం లో పెద్ద ఎత్తున ఫ్యాక్టరీలు తీసుకువచ్చి ఉపాధి కల్పిస్తామని హామీలు ఇచ్చారన్నారు. ఈ ఫ్యాక్టరీ ముతపడి 12 రోజులు గడచినా ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న 409 మంది కార్మికుల రోడ్డున పడి జీవనోపాధి కోల్పోయ అల్లాడుతున్న తరుణంలో ఆ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించ వలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి వీరబాబు కే. చక్రధర్, ఎం చంటి, సిహెచ్ గోవింద్,ఎస్ జయలక్ష్మి వై శివలక్ష్మి జే భాగ్యలక్ష్మి టి దేవి బి అన్నపూర్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

## నాయకంపల్లిలో వైదిక శివ పంచాయతన క్షేత్రం నిర్మాణం

ప్రజాభూమి గండేపల్లి.

గ్రామస్తుల సహకారంతో సువర్ణ భారతి గోసాల, యాగశాల, పాఠశాల ప్రవచన మంటపాములు ప్రారంభం .గండపల్లి మండలం పి నాయకంపల్లి గ్రామస్తుల సహకారంతో ఈనెల 28 న గురువారం సువర్ణ భారతి మహోత్సవంలో భాగంగా జగద్గురువులు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహా సన్నిధానం యొక్క 50వ సంవత్సర సన్యాస దీక్షను పురస్కరించుకొని ఎడాది పొడవునా జరుపుకునే ఉత్సవంలో భాగంగా తత్వం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మించబోతున్న శివ పంచాయాతన క్షేత్ర వారి చే ప్రవచన మండపములను ప్రారంభించనున్నారు.చారిటబుల్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస బంగారయ్య శర్మ మీడియాతో మాట్లాడుతూ సువర్ణ భారతి మహోత్సవాల్లో భాగంగా నిర్మించబోవుచున్న శివ పంచాయతన క్షేత్రం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆదిశంకర జగద్గురువులు శ్రీ శ్రీ విదు శేఖర భారతి ముఖ్యఅతిథిగా ప్రారంభిస్తారని తెలిపారు.ఈయన రావడానికి అధికార ప్రభుత్వం కూడా స్పందించి మార్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఇక్కడ జరగబోవు విషయం తెలిసిన దగ్గర నుంచి తన వంతు సహాయంలో భాగంగా



అనేక విధములుగా సహకారం చేస్తున్నారని ఈ సందర్భంగా నెహ్రూకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మలిరెడ్డి పాపారావు , రవికుమార్ , సతీష్, జెట్టి శివ కుమార్, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి - డాక్టర్ చప్పిడి.

ప్రజాభూమి, రామచంద్రపురం.




రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని ఏ గ్రంథం చదవకపోయినా రాజ్యాంగ గ్రంధాన్ని మాత్రం ప్రతి ఒక్కరు చదవాలని మనకి రాజ్యాంగం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతుందని దాన్ని ఫలాలు అనేక హక్కులు మనం పొంది ఉన్నామని అందువలనే భారతదేశము ఎంతోమంది త్యాగదనులు వారికి వారికి నేతృత్వం వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి అనిఅలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .రామచంద్రపురం పాత బస్టాండ్ వద్ద జరిగిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు .నాగిరెడ్డి వెంకన్న ఆధ్వర్యంలోప్రతినెల జరిగే వైద్య శిబిరంలో సుమారు 440 మంది పేషెంట్లను పరీక్షించి ఉచితంగా మందులు పంచడం జరిగిందన్నారు.కె.వి.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ కేవీ సత్యనారాయణ లెనోవా డెంటల్ హాస్పిటల్ వైద్యులు తదితరులు ఈశిబిరంలో సేవలందించారు. డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ సరైన ఆహార సమతుల్యత పాటించకపోవడం వలన అలాగే మానసిక ఒత్తిడి వలన స్థూలకాయాన్ని పొందుతున్నారన్నారు. ప్రతిరోజు సరైన వ్యాయామం చేయటం ఆహార సమతుల్యత పాటించటం ద్వారా మనం స్థూలకాయాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు. డాక్టర్లు సూచించిన మందులు మాత్రమే వాడాలని స్వధాగా ఏ రకమైన మందులు వాడరాదని తెలియజేశారు .కార్యక్రమంలో నేదురి శేషగిరి చందర్రావు, ప్రసాద్ శ్రీనివాసరావు, లక్ష్మి నాగమణి, ప్రభాకర్ ,కొయ్య బంగారు బాబు ,తదితరులు పాల్గొన్నారు.

## తుఫానుపై రైతుల అప్రమత్తంగా ఉండాలి - కాజులూరు తహసిల్దార్ శివకుమార్

ప్రజాభూమి, రామచంద్రపురం



తుఫాను ప్రభావం హెచ్చరికపై రైతులు అప్రమత్తంగా ఉండాలని కాజులూరు తాహసిల్దార్ ఎల్ .శివకుమార్ కోరారు బుధవారం మండలంలో పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు నిమిత్తం ధాన్యం కొనుగోలు కేంద్రాలను శివకుమార్ మండల వ్యవసాయ అధికారి అశోక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ శివకుమార్ మాట్లాడుతూ తుఫాను నేపథ్యంలో రైతులు తమ పంటను రక్షించుకోవడానికి కృషి చేయాలన్నారు. గురువారం నుండి తుఫాన్ ప్రభావం జిల్లా పై ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకుని ఒక నాలుగు రోజులు పాటు కోతలు వాయిదా వేసుకోవాలన్నారు. కళ్ళల్లో ఉన్న ధాన్యాన్ని ఎటువంటి తప్పిదాలు లేకుండా బరకాలతో పూర్తిస్థాయిలో కప్పుకుని ఉంచుకోవాలన్నారు. చేలల్లో ఉన్న ధాన్యాన్ని మెరక ప్రదేశంలో భద్రపరచుకోవాలని సూచించారు. రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు అవుతున్న ధాన్యాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. రైతులు తమ ధాన్యాన్ని అమ్ముటకు వెంటనే గ్రామంలో ఉన్న రైతు సేవ కేంద్రాన్ని సందర్శించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందవచ్చని వ్యవసాయ అధికారి అశోక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది సచివాలయ, వ్యవసాయ శాఖ సహాయకులు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పేదలకు సహాయం చేయడంలో సంతృప్తి ఉంది

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



వుట్టిన రోజులు, ఇతర కార్యక్రమాలలో ఆర్భాటాలకు దూరంగా ఉంటూ పేదలకు సహాయం అందించడంతో ఎంతో సంతృప్తి లభిస్తుందని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. విశాఖ జిల్లా ఫౌండేషన్ జిల్లా కార్యదర్శి చుక్కా సుదర్శన రావు, నూకరత్నం దంపతుల ప్రధమ కుమార్తె హాసిని రమ్య పుట్టినరోజు సందర్భంగా సుదర్శన రావు, గూడెం అప్పారావు(బుజ్జి),జి.శ్రీనివాసరావు సహకారంతో కాకినాడ లోని ఫౌండేషన్ రాష్ట్ర కార్యాలయంలోని అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ కేరేట్ ద్వారా 924వ రోజు భారీ ఎత్తున పేదలకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అన్నార్తి తీర్చేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని కోరారు.కార్యక్రమంలో ముమ్మిడివరం ఫౌండేషన్ అధ్యక్షుడు అంగాని శేషగిరి వర్మ, కాకినాడ అధ్యక్షుడు బత్తుల సూర్య ప్రసాద్, నగర కార్యదర్శి కర్రి వీరబాబు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దాపురం ఏరియా ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తాం. మాజీ మంత్రి నిమ్మకాయల చిన్న రాజప్ప

ప్రజా భూమి ప్రతినిధి పెద్దాపురం

పెద్దాపురం ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు.పెద్దాపురం ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఆసుపత్రి ఆవరణలో జరిగింది.ఈ సందర్భంగా ఆసుపత్రిలో సౌకర్యాలపై డాక్టర్ల బృందం, అభివృద్ధి కమిటీ సభ్యులతో చర్చించారు.ఈ సందర్భంగా సామర్లకోట మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుమ్మల రామకృష్ణ ఆర్థిక సహకారంతో అందించిన గ్రాస్ కట్టర్ ను ఆసుపత్రికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు, ఆసుపత్రి సూపర్ రిండెంట్ సతీష్ రెడ్డి,కొరుపూరి రాజు, గెడ్డం పెదకాపు , కొత్తెం బాబు, ఉల్లి సత్యనారాయణ, కొరుపూరి రాజు , ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వంగలపూడి సతీష్, సంజీవ్ కుమార్, మేడిశెట్టి కుమారీ తదితరులు పాల్గొన్నారు



## సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ప్రవేశ పరీక్షలకు 70 మంది అభ్యర్థులు హాజరు

### కలెక్టర్ పి. ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతుల అధ్యయన కేంద్రం రాజమహేంద్రవరం నందు నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి చక్కటి వేదికని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ఉన్న బీసీ స్టడీ సర్కిల్లో ఉదయం 11 గంటలకు సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్కు ప్రవేశ పరీక్ష కొచ్చిన్ పేపర్, ఓఎంఆర్ షీటను కలెక్టర్ పి. ప్రశాంతి, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ అధికారులతో కలిసి ఓపెన్ చేశారు. అనంతరం పరీక్ష నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాలోని కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు , అల్లూరి సీతారామరాజు జిల్లాల నుండి మొత్తం 75 దరఖాస్తులు రాగా, ఈరోజు 70 మంది అభ్య ర్థులు సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ప్రవేశ పరీక్షలకు హాజరు అయ్యారన్నారు. 5 గురు అభ్యర్థులు హాజరు కాలేదని తెలిపారు. యూపీఎస్సీ సివిల్స్ కోసం ఉచిత కోచింగ్లో ప్రవేశానికి కామన్ స్క్రీనింగ్ టెస్ట్ లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గొల్ల పూడి కేంద్రంలో ఆరు మాసాల పాటు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలకు వసతులతో కూడిన ఉచితంగా శిక్షణను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఆరు నెలలు కాలంలో ఉపకార వేతనం కూడా అందించడం జరుగు తుందనీ పేర్కొన్నారు.పోటీ పరీక్షలలో గెలుపే లక్ష్యంగా నిరంతర కృషి ద్వారా సాధ్యం అవుతుందని కలెక్టరు పేర్కొ న్నారు. సివిల్ కోచింగ్ కు ఎంపికైన అభ్యర్థులు పట్టుదలతో శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణా ను ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి , బిసి స్టడీ సర్కిల్ సంచా లకులు కె .ఎన్. జ్యోతి, బిసి సంక్షేమ అధికారి సత్య రమేష్ , ఆయా జిల్లాల బిసి సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల పై శిక్షణా కార్యక్రమం

### - డిఆర్వో సీతారామమూర్తి, ఆర్డీవో రాణి సుస్మిత

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





సమర్థవంతమైన మరియు సమానమైన నీటి సరఫరా మరియు పంపిణీ వ్యవసాయ ఉత్పత్తి యొక్క వాంఛనీయ వినియోగ మెరుగుదలకు నీటి వినియోగదారుల అసోసియేషన్ ఎన్నికలు కీలక పాత్రను నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా రెవెన్యు అధికారి టి సీతా రామమూర్తి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత ఆధ్వర్యంలో నీటి వినియోగదారుల అసోసియేషన్ ఎన్నికలు పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డి ఆర్వో టి సీతారామ మూర్తి మాట్లాడుతూ, మూడు విభాగాల్లో నీటి సంఘాల ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నీటి వినియోగదారుల, పంపిణి, రెవెన్యు కేటగిరిలలో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యు, ఇరిగేషన్ శాఖలు కీలక పాత్రను పోషించనున్నట్లు పేర్కొన్నారు.

నీటిపారుదల మౌలిక సదుపాయాల శాస్త్రీయ మరియు క్రమబద్ధమైన అభివృద్ధి మరియు నిర్వహణ విషయంలో వాటర్ యూజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కీలకమైన పాత్రను పోషించాల్సి ఉంటుందనీ స్పష్ట చేశారు. నీటి ప్రభావవంతమైన మరియు విశ్వసనీయ సరఫరా మరియు పంపిణీ కోసం నీటిపారుదల వ్యవస్థ నిర్వహణ మరియు నిర్వహణ కొనసాగింపు, లబ్దిదారు రైతుల నుండి నీటిపారుదల నీటి రేట్లు రికవరీ చేయడంలో సమన్వయ పాత్ర పోషించడంతో పాటుగా పర్యావరణం మరియు పర్యావరణ సమతుల్యత యొక్క రక్షణ బాధ్యతలు చేపట్టడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఆ క్రమంలో తూర్పు గోదావరి జిల్లాలో పరిధిలో నీటి వినియోగదారుల అసోసియేషన్ ఎన్నికలు నిర్వహణా చేపట్టనున్నట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయిలో ఎన్నికల పరిపాలన నిర్వహణ కోసం కాడా కమీషనర్ ఎన్నికల అథారిటీ వ్యవహరిస్తారని రాణి సుస్మిత పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అథారిటీ – జిల్లా కలెక్టర్ , అదనపు జిల్లా ఎన్నికల అథారిటీ – జాయింట్ కలెక్టర్ , డిప్యూటీ జిల్లా ఎన్నికల అథారిటీ – సంబంధిత రెవెన్యు డివిజన్ కు చెందిన సబ్ కలెక్టర్ లేదా రెవిన్యూ డివిజన్ అధికారి వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఎన్నికల అధికారి – రైతు ఎన్నికల నిర్వహణ కోసం నియమించబడిన అధికారి నీ , ప్రతి ప్రాదేశిక నియోజకవర్గం పోలింగ్ అధికారినీ జిల్లా ఎన్నికల అథారిటీ నియమిస్తారని తెలియ చేశారు.

ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత శిక్షణ కార్యక్రమం లో భాగంగా ఓటరు జాబితా రూపకల్పన, ఓటరు గుర్తింపు తదితర అంశాలపై శిక్షణా ఇవ్వడం జరిగింది. క్షేత్ర స్థాయిలో సిబ్బంది భూ యజమానుల గుర్తింపు, ఓటరు జాబితా రూపకల్పన, ఓటరు జాబితా పై అభ్యంతరాలు స్వీకరణ, ప్రాదేశిక నియోజకవర్గం పరిధిలో "ఫారం ఈ" తీసుకుని ఎక్కువ భూ విస్తీర్ణం కలిగిన చోట ఓటు హక్కు కల్పించడం, ఎన్నికల నిర్వహణ, ప్రాదేశిక నియోజకవర్గం వారీగా ఓటర్ల గుర్తింపు, ఓటు హక్కు కల్పించడం, మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, ఓటర్ స్లిప్ జారీ, ఓటు తిరస్కరణ, ఓట్ల లెక్కింపు , ఒక ప్రాదేశిక నియోజకవర్గం పరిధిలో ఒక నీటి సంఘంలో పదవిని కలిగి ఉండడం పరిమితిగా నిర్ణయించాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టరు ఆర్. రమణ నాయక్, ఎస్. సరళ వందనం, కె.ఎల్. శివ జ్యోతి, ఎమ్ మాధురి, పౌర సరఫరాల డి ఎమ్ టి.రాధిక తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఇరిగేషన్ అధికారులు, పంచాయతి రాజ్ అధికారులు, రెవిన్యూ, ఉపాధ్యాయులు తదితర శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ చిన్నారులకు కార్తీకమాస వన విహారయాత్ర

ప్రజా భూమి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషరావు ఆదేశాలతో ప్రీ ప్రైమరీ చిన్నారులు సుమారు వందమంది మండలంలోని ఆంధ్ర అరుణాచలం రాచపల్లి అరుణాచలేశ్వర స్వామి వారి ఆలయం సందర్శించి ఉసిరి చెట్టు నీడలో భోజనాలు చేసి శ్రీ రమణ మహర్షి వారి ఆలయం మరియు శ్రీ అపీత కుచంబ సమేత అరుణాచలేశ్వర స్వామి వారి ఆలయాలు సందర్శించి భజనలు, పాటలతో చక్కగా ఆనందించారు. శ్రీ ప్రతిభ విద్యాలయ చైర్మన్ దాసం వరలక్ష్మి మాట్లాడుతూ వనము,అన్నము పరం బ్రహ్మ స్వరూపాలని, వనభోజనాలు మనుష్యులను మానసిక ఒత్తిడులు నుంచి దూరంగా ఉంచుతాయని, బంధుమిత్రులతో ఆత్మీయ సంబంధాలు పెంచుతాయని,ఉసిరి చెట్టు మారేడు చెట్టు రెండు ఉన్న చోట వనభోజనాలు చేస్తే మరీ మంచిది అని పుణ్యప్రదం అని ఇంకా ఆరోగ్యమని,ఆశ్రమ నిర్వాహకులు శ్రీ రమణానంద స్వామి వారికి మరియు చిన్నారుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు కూడా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయినులు సుజాత, వరలక్ష్మీ,అనంతలక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు.

## చిన్నింపేటలోని జీడి పిక్కలు ఫ్యాక్టరీ వెంటనే తెరిపించాలి

### కదం తొక్కిన కార్మికులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం చిన్నంపేట లో ఉన్న జీడి పిక్కల ఫ్యాక్టరీని వెంటనే తెరవాలని ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు ఏలేశ్వరంలో కదం తొక్కురు.ఈ నెల 16 తేది న ఈ ఫ్యాక్టరీ ని అర్ధాంతరంగా మూసి వేశారు. చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీలో 410 మంది సుమారు కార్మికుల పని చేస్తున్నారని అందుచేత ఈ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక బాలాజీ సెంటర్లో బుధవారం మానవహారం నిర్వహించారు. కార్మికులు తొలుత తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించి అనంతరం ర్యాలీగా బాలాజీ చౌక్ సెంటర్ కు చేరుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రంగుల ఈశ్వరరావు మాట్లాడుతూ గత 12 రోజులుగా కార్మికులు అనేక విధాల ఆందోళనలు చేస్తున్న యాజమాన్యానికి కానీ ప్రభుత్వానికి కానీ చీమకుట్టినట్టు లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రం లో పెద్ద ఎత్తున ఫ్యాక్టరీలు తీసుకువచ్చి ఉపాధి కల్పిస్తామని హామీలు ఇచ్చారన్నారు. ఈ ఫ్యాక్టరీ ముతపడి 12 రోజులు గడచినా ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న 409 మంది కార్మికుల రోడ్డున పడి జీవనోపాధి కోల్పోయ అల్లాడుతున్న తరుణంలో ఆ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించ వలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి వీరబాబు కే. చక్రధర్, ఎం చంటి, సిహెచ్ గోవింద్,ఎస్ జయలక్ష్మి వై శివలక్ష్మి జే భాగ్యలక్ష్మి టి దేవి బి అన్నపూర్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

## వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలి-ఏవో అమృత

### ధాన్యం కల్లాలను,వరికుప్పలను పరిశీలించిన ఏవో

ప్రజా భూమి కిర్లంపూడి



రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చిరికలతో జిల్లాలో వర్షాలు పడతాయని నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కిర్లంపూడి మండల రైతులకు ఏవో జోకా అమృత సూచించారు.మండలంలో పలుచోట్ల రైతులు ఆరబోసిన ధాన్యం కల్లాలను,వరికుప్పలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఏవో జోకా అమృత మాట్లాడుతూ మన జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు వరి కోతలను రెండు రోజులు వాయిదా వేసుకోవాలని,కోసి ఉన్న వరి పనులను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని రైతులకు తెలియజేశారు.కళ్ళంలో మరియు రోడ్లపై ఆరబోసిన ధాన్యాలను వీలైనంత త్వరగా సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని రైతులకు తెలిపారు.వర్షాల కారణంగా రైతులు ఎవరూ ఇబ్బంది పరిస్థితులు ఎదుర్కోకుండా ముందస్తు జాగ్రత్తగా తగు చర్యలు పాటించాలని మండలంలో గల గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు.

ప్రజాభూమి



# టీచర్ల నెలవారీ పని సర్దుబాటు ప్రక్రియ వెంటనే నిలుపుదల చేయాలని ఎస్టియు డిమాండ్

ప్రజాభూమి పోరుమామిళ్ల:



టీచర్ల నెలవారీ పని సర్దుబాటు చెప్పటాలని విద్యాశాఖ కొత్త విధానానికి తెర తీయడం విద్యావ్యవస్థ మనుగడకు ప్రమాదకరం అని ఎస్టియు సిపిఎస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సమగ్ర డేటా అపార్ దాదాపు 80 శాతం పైగా పూర్తి చేశారు.కానీ మిగతా విద్యార్థుల డేటాను పూర్తి చేయటానికి ఆధార్, పేర్లు, పుట్టిన తేది లో సవరణలు, తదితర సమస్యలతో ఆ పిల్లలు డ్రాప్ బాక్స్ లో ఉంచడం వల్ల భౌతికంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పేర్లు యు-డిఐయస్ఇ లో కనపడవు.కావున యు-డియస్ఇ ప్రామాణికంగా పని సర్దుబాటు చేయడం వల్ల కొన్ని పాఠశాలలో టీచర్లు పని భారంతో ఇబ్బందులకు గురి అవుతారు.కావున నెల వారీ సర్దుబాటు ప్రక్రియ వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పోరుమామిళ్ల సిపిఎం రెండవ మహాసభలు జయప్రదం చేయండి

## సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్ భైరవప్రసాద్

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్లలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పోరుమామిళ్ళ మండల కార్యదర్శి యన్ భైరవప్రసాదు మాట్లాడుతూ 28 రెండవ మహాసభలు మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని గవర్నమెంట్ హాస్పిటల్ నుండి అంబేద్కర్ భవనం వరకు ర్యాలీగా ఉంటుంది తథనాంతరం జెండా ఆవిష్కరణ తర్వాత మహాసభలు ప్రారంభమవుతాయిఅనీఈ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ సభ్యులకు ప్రజలకి కార్మికులకు,రైతుకు వ్యవసాయ కూలీలు విజ్ఞప్తి చేశారుఅదేవిధంగా డిసెంబర్ 14, 15 కడప జిల్లా మహాసభలు కడప జిల్లా 12వ మహాసభలు జరుగుతున్నాయ ని ఈ కార్యక్రమానికి ప్రజలు ఆదరించాలని ఆర్థిక హార్దిక విరాలాలు రూపంగా సహాయాలు చేయాలని వారి విజ్ఞప్తి చేశారు రానున్న రోజుల్లో సిపిఎం పార్టీ పేదల పక్షాన ప్రజల పక్షాన కార్మికుల పక్షాన కర్షకుల పక్షాన రైతులు పక్షాన వారి సమస్యల పరిష్కారం కొరకుపెద్ద ఎత్తున అండగా నిలబడి ముందుకు సాగుతామని ఆయన విజ్ఞప్తి చేశారు ప్రజా సంక్షేమ ధ్యేయంగా ఎల్లవేళలా సిపిఎం ప్రజలకు దగ్గరగా ఉంటుందని వారు అన్నారు ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో సిపిఎం ముందుంటుందని వారు అన్నారు ప్రజలు సిపిఎం పార్టీని ఆదరించి సహకారం చేయాలని వారు విజ్ఞప్తి చేశారుఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు గౌసియా, బేగం, వరలక్ష్మి, చిన్నయ్య, గురయ్య, బీబీలు, రవి, మేరీ, ఓబులమ్మ పాల్గొన్నారు.

# కౌలు రైతుల ముసాయిదా చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజా భూమి ఒంటిమిట్ట:




సిద్ధవటం మండల పరిధిలోని మాచుపల్లి గ్రామం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అగ్రికల్చర్ వ్యవసాయ సంచాలకులు నాగరాజు బుధవారం మాట్లాడుతూ కౌలు రైతులు ముసాయిదా చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి మంగళ బుధవారం లో జరిగే పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఈ పంట నమోదు, ఎరువుల వాడకం, వరి నారు నుండి యాజమాన్యం సాగునీటి సద్వినియోగం, డ్రిప్ వినియోగ సకాలంలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచిం చడం జరిగిందివ్యక్తిగత పనిముట్లు,సూక్ష్మ పోషకాలు, సబ్సిడీపై రైతులు కోరారని అవసరమైన రసాయనిక ఎరువులు రైతు సేవ కేంద్రంలో డిసెంబర్ మొదటివారం నుండి అందుబాటులో ఉంచా లని రైతులు తెలియజేసినట్లు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏవో రమేష్ రెడ్డి రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాభూమి పులివెందుల టౌన్



పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కిశోరి వికాసం కార్యక్రమం లో భాగంగా బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల(వెంయిన్)లోని విద్యార్థిని విద్యార్థులకు నగరిగుట్ట, బాకారాపురం పట్టణ ప్రాథమిక వైద్యాశాల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష,డాక్టర్ శాంత కుమార్ లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు, రక్తపోటు, రక్తహీనత, ఎత్తు, బరువు తదితర పరీక్షలు నిర్వహించి, ఈ వయసులో బాల బాలికలలో వచ్చే మార్పులు, తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆరోగ్యం పై దృష్టి సారించి జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ మానేసి, ఇంట్లో తయారు చేసే పౌష్టిక ఆహారం, ఆకుకూరలు, కూరగాయలు, సిరి ధాన్యాల లాంటి తీసుకోవలసిన ఆహారపు వివరాలు, ఈ వయసులో తీసుకోవలసిన జాగ్రత్తలు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమం లో ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోషక విలువలపై అవగాహన

ప్రజాభూమి పులివెందుల టౌన్




పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సమగ్ర పోషకాలు విలువలపై అవగాహన కార్యక్రమాలు బుధవారం నిర్వహించినట్లు ఇన్చార్జి హెచ్ఎం కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా పదవ తరగతి విద్యార్థులు ఎప్పటినుంచి కష్టపడి చదివితేనే 10 పరీక్షల్లో మంచి మార్కులు సాధించవచ్చున్నారు.అలాగే ఆరోగ్య సంరక్షణ కోసం మంచి పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. అనంతరం మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్ జయ ప్రదీప్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులకు మంచి మంచి పోషకాలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకుంటేనే ఆరోగ్యం బాగా ఉంటుంది అన్నారు .అనంతరం ఎరిస్ కంపెనీ ద్వారా రైతులకు నాణ్యమైన సూక్ష్మ పోషకాలు ఎరువులు అందించడం జరుగుతుందన్నారు. అలాగే 150 మంది విద్యార్థులకు క్యారీ బ్యాగులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో సిఎండి రాహుల్. రైతులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నష్ట పోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి..జడ్పిటిసి కోకటం వెంకట బయపు రెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి

## -గ్రామాలల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

ప్రజాభూమి, వేముల




గత నెల కిందట అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన , మండలం లోని ప్రతి ఒక్క రైతును గుర్తించి వారికి నష్ట పరిహారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఉల్లి,చామంతి,అరటి వంటి పంటలవల్ల తీవ్రంగా నష్ట పోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి జడ్పిటిసి కోకటం వెంకట బయపు రెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి కోరారు,బుదవారం ఉదయం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఉన్నటువంటి సభాభవనం లో ఎంపిడిఓ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ చల్లా గంగాదేవి ,వైకాపా నాయకుడు వెంకటనారాయణ మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈఅన్ని గ్రామాలల్లో పారిశుధ్యం పై అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని, సర్పంచ్ లు ఎంపీటీసీ లు అధికారులు చొరవ తీసుకుని గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఎక్కడ త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. గ్రామాలలో వీధిలైట్లు మరమ్మ తులు చేయాలని ఆదేశించారు.అనంతరం మండల వ్యవ సాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ రైతు సోదరులు పంట నమోదు చేసుకున్న రైతులు ఇన్సూరెన్స్ ను మీసేవ కేంద్రాల్లో చెల్లించాలి అని అన్నారు,ఇన్స్యూరెన్స్ కి సంబంధిం చిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు, అంతేకాకుండా రైతులకు సబ్సిడీ ద్వారా డ్రిప్పు స్పింక్లర్స్ అందిస్తున్నట్లు తెలిపారు,తహశీల్దార్ ఇందిరా రాణి మాట్లాడుతూ ఎక్కడ అయిన రెవెన్యూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తె వెంటనే పరిస్కరిస్తాము అని అన్నారు. ఆర్డబ్ల్యు ఏస్ ఏ ఈ రమేష్ రెడ్డి మాట్లాడుతూ తొందరలో ఇంటి ఇంటికి తాగునీరు ప్రాజెక్టు పూర్తి అవుతుంది అని,ఎక్కడ కూడా తాగునీరు సమస్య లేదు అని వివరించారు.విద్యుత్ శాఖ పై పలు సమస్యలు రావడం తో వెంటనే అధికారులు సమస్యలు పరిష్కరించాలని ఏ ఈ శ్రీనివాసులు కి తెలిపారు.ఉద్యాన శాఖ అధికారి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ ద్వారా మిని ట్రాక్టర్లను అందిస్తున్నాం అని వాటిని ఉపయోగించుకోవాలనీ అన్నారు,అంతే కాకుండా చిని రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు తెలియ జేశారు, ఏపీఎం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ డ్వాక్రా రుణాలను అందిస్తున్నాం అని తెలిపారు, పంచాయతీరాజ్ ఏఈ అబ్దుల్లా మాట్లాడుతూ మండలం లో ఉపాధి నిధుల ద్వారా 65 లక్షల సిసిలు నిర్మించామని, జెడ్పిటిసి గ్రాంట్ ద్వారా 25 లక్షల పనులు జరుగుతున్నాయన్నారు,అంతే కుండా ప్రతి అధికారి తప్పకుండా సమయ పాలన పాటించాలని ఎవరైనా సమయ పాలన పాటించ కుండా విధులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్సై ఐ ప్రవీణ్ కుమార్,కో ఆప్షన్ సభ్యులు మండి మా పీరా,సర్పంచ్ లు చెన్నారెడ్డి,రంగనాథ ము, సాకే రమంజనమ్మ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక విలువలు వైకాపా నాయకులకు లేవు

ప్రజాభూమి, పులివెందుల



రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక విలువలు వైకాపా నాయకులకు లేవని అందులోనూ కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది అని టీడీపీ వాణిజ్య విభాగపు జిల్లా అధికార ప్రతినిధి తుపాకుల ప్రసాద్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూగత వైకాపా ప్రభుత్వంలో మాస్కు లు ఇవ్వనందుకు డాక్టర్ సుధాకర్ ను అతి దారుణంగా చంపేశారు అన్నారు.లింగాల మండలం పెద్దపుడాల గ్రామంలో నాగమ్మ అనే దళిత మహిళను రేప్ చేసి చంపేసింది ఎవరని ప్రశ్నించారు.ఎమ్మెల్సీ డ్రైవర్ను అతికిరాతంగా కొట్టి చంపింది మీ వాళ్ళు కాదా అన్నారు.కొంతమంది దళితులకు ఏకంగా గుండు గీయించారు అన్నారు.

మీరు ఇవాళ రాజ్యాంగం గురించి మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాకనే అసలైన అంబేద్కర్ రాజ్యాంగం అమల వుతుంది అన్నారు. గత ప్రభుత్వంలో దౌర్జన్యాలు రౌడీయిజం కబ్జాలు తప్ప ఇంకా ఏమైనా ఉన్నాయ ని ప్రశ్నించారు.ఇవాళ శాంతిభద్రతలు కట్టుదిట్టంగా ఉన్నాయి అన్నారు. రాష్ట్రంలోఇవాళ కూటమి ప్రభుత్వంలో ప్రజలు హాయిగా జీవిస్తున్నారన్నారు.మీరు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం ఇస్తున్న పథకాలను చూసి అందరూ ఆకర్షితులై టిడిపి పార్టీలో చేరుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి విమర్శించేది మీరు మానుకోవాలి అన్నారు.

# పంటల బీమా ప్రీమియం రైతులు చెల్లించాలి

ప్రజాభూమి పులివెందుల టౌన్



రైతులు పండించిన పంటలకు పంటల బీమా ప్రీమియమును రైతులు చెల్లించాలి అని మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి రైతులకు సూచించారు. బుధవారం పెద్ద రంగాపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి జి నాగలక్ష్మి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్రింద 8 రకాల పంటలకు మంజూరు చేయబడినదని ఈ పంటలకు సంబంధించిన ప్రీమియంను రైతులు సిఎస్సి లో లేదా సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్,ప్యాక్స్,పోస్ట్ ఆఫీస్ ల ద్వారా వారి యొక్క ఆధార్, భూమి కవుల కార్డు, పంటవేసిన ధ్రువపత్రాన్ని బ్యాంకు వివరాలకు సంబంధించిన పత్రాలను సమర్పించి ఆన్లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి తక్షణ రసీదు పొందవచ్చు అని తెలిపారు. ప్రీమియం డిసెంబర్ 15వ తేదీ లోపు చెల్లించాలని ఆమె కోరారు . అలాగే కంది పంటను సందర్శించడం జరిగినది. కంది పంటలు రసం పీల్చే పురుగుల నివారణకు వేప నూనె రెండు మిల్లీలీటరు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలిపారు లేదా అసలు ఫేట్ మందును పిచికారి చేసుకోమని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పులివెందుల, పెద్ద రంగాపురం రైతు సేవ కేంద్రం ఇన్చార్జి ఎం హరిత పెద్ద రంగాపురం రైతులు పాల్గొన్నారు

# స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సాయం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు తుమ్మల మహేశ్వర్ రెడ్డి తనవంతు ఆర్థిక సహాయాన్ని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి చేతికి బుధవారం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం విగ్రహ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలో నే ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆ సర్కిల్ కు ఉయ్యాలవాడ సర్కిల్ అనే పేరు కూడా నామకరణం చేస్తామన్నారు. అనంత రం మహేశ్వర్ రెడ్డికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ రెడ్డి,ఫనీల్ కుమార్ రెడ్డి, గంగిరెడ్డి, ఎల్లారెడ్డి తదితర రెడ్డి సోదరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సమన్వ యకర్తలకు దిశా నిర్దేశం చేసిన వైయస్ షర్మిలారెడ్డి

## కడప జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి

ప్రజా భూమి, కడప సిటీ:




బుధవారం విజయవాడ లోని ఏకన్వెన్షన్ సెంటర్లో నూ తనంగా నియమితులైన ని యోజకవర్గ కో-ఆర్డినేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చడం జరిగింది.పిసిసి అధ్యక్ష రాలు శ్రీమతి వైయస్ షర్మిలా రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు ర ఘువీరా రెడ్డి , కొప్పుల రాజు, పల్లంరాజు, జేడీ శీలం నాయ కులు పాల్గొని రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ అసెంబ్లీ సమన్వయ కర్తల కు నియోజకవర్గాల్లో పార్టీ బ లోపేతానికి అనుసరించాల్సిన విధి విధానాలపై దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈసమావే శానికి కడప జిల్లా కాంగ్రెస్ పా ర్టీ అధ్యక్షురాలు విజయజ్యోతి, పీసీసీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు అఫ్జల్ ఖా న్,కడప జిల్లా నుండి సమన్వ యకర్తలు బండి జకరయ్య,పు లివెందుల ధ్రువ కుమార్ రెడ్డి, ప్రొద్దుటూరు ఇర్ఫాన్ భాష,జ మ్మలమడుగు శివ మోహ న్ రెడ్డి,కమలాపురం అశోక్ కు మార్ రెడ్డి,ఈ నియోజకవర్గాల సమన్వయకర్తలు పాల్గొన్నారు అని విజయ జ్యోతి తెలియప రిచారు.

# చోరీ కేసులో ముగ్గురు అరెస్ట్

## 105 గ్రాముల బంగారు,116 గ్రాముల వెండి రికవరీ



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీలో విశ్వనాథ రెడ్డి అనే ఉపాధ్యాయుడి నివాసంలో జులై 17న జరిగిన చోరీ కేసులో ముగ్గురు నిందితు లను అరెస్టు చేసినట్లు అర్బన్ సీఐ జీవన్ గంగనాథ్ బాబు తెలిపారు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన వివరాలను వెల్లడించారు పులివెందుల చెన్నారెడ్డి కాలనీలోని విశ్వనాథరెడ్డి కుటుంబ సభ్యులు సొంత పని నిమిత్తం కడపకు వెళ్ళగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న 105 గ్రాముల బంగారు, 116 గ్రాముల వెండి వస్తువులను దొంగలించారన్నారు అప్పట్లో కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ,డీఎస్పీ మురళి నాయక్ ఆదేశాల మేరకు రెండు టీంలుగా విడిపోయి దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు అందులో భాగంగా పట్టణంలోని ముద్దనూరు రింగ్రోడ్డు సమీపంలో అనుమానస్పదంగా సంచరిస్తున్న లింగుటేరి రాంబాబు,నడింపల్లి గోపి, సోను కుమార్ రాయ్ లను అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని వారి దగ్గర నుంచి 105 గ్రాముల బంగారు, 116 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు నిందితులను కోర్టు ముందు హాజరు పడుతున్నట్లు ఆయన తెలిపారు ఈ మీడియా సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి,మల్లికార్జున్ రెడ్డి పోలీసులు హాజర య్యారు.

# పంచాయతీలలోని ప్రతీ ఇంటిని ఆన్ లైన్ లో నమోదు చేయాలి. డి ఎల్ పి ఓ, తిమ్మక్క



ప్రజా భూమి ముద్దనూరు

సంబంధిత పంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటిని ఆన్లైన్ నమోదు చేయాలని డి ఎల్ పి ఓ తిమ్మక్క పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న 19 పంచాయతీలో వారికి సంబంధించిన కార్యాలయంలో ఉన్న ఇంటి సమాచారాన్ని నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇలా చేయడం వల్ల రాబోవు కాలంలో హౌస్ టాక్స్ తదితర పన్నులు ఆన్లైన్ లోనే చెల్లించే అవకాశాలు ఉంటాయని అన్నారు. ఇలా ఆన్లైన్ చెల్లింపుల వల్ల సంబంధిత అధికారులకు పూర్తి డేటాతో సంబంధిత అధికారులకు చేరుతుం దన్నారు. అలాగే అవకతవకలు జరగకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విఓపిఆర్డి వీరభద్ర, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నరసింహులు, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ భాస్కర్ సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లు మన ఊరికి వచ్చేసాయ్ ఇక విద్యుత్ చోరీకి అడ్డుకట్ట

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలోని మేజర్ పంచాయతీలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు విద్యుత్ సంబంధిత అధికారులు బిగిస్తున్నారు. త్వరలో విద్యుత్ చోరీకి అడ్డుకట్ల పడనుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్ల అమల్లో భాగంగా ముద్దనూరు మేజర్ పంచాయతీలో ప్రభుత్వ కార్యాలయంలో, వ్యాపార దుకాణాలలో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. వీటివల్ల విద్యుత్ చోరీ కాకుండా, కరెంటు దుర్వినియోగం కాకుండా, అలాగే విద్యుత్ సంస్థలు నష్టాల్లో ఉండకుండా ఏర్పాటు చేస్తున్న మీటర్లు త్వరలో ఆన్ లైన్ తో రీఛార్జ్ జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. వినియోగదారులు సెల్ ఫోన్, రీఛార్జ్ చేసుకున్నట్లే ఈ మీటర్ల కూడా ఒక సిమ్ ఉంటుందని ఆ సిమ్ ను ప్రతినెల వినియోగదారుడు ఎంత విద్యుత్ ఉపయోగించుకుంటారో రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ కార్యాచరణ మరికొద్ది నెలలు పట్టే అవకాశం ఉందని తెలిపారు.

# కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోంది

**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడండి.. ఎదురు దాడి మానుకోండి..**

**విద్యార్థులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి**

**మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి ఫైర్**



ప్రజాభూమి, అనంతపురము

"కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావొస్తున్నది.. రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.. కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోంది" అని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వై.విశ్వేశ్వర రెడ్డి ఫైర్ అయ్యారు. బుధవారం ఆయన అనంతపురంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ఆయన మాట్లాడుతూ, కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు కాలేజీల యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడంలేదని అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. "విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వాస్తవాలు తెలుసుకోకుండా ఎదురు దాడి చేస్తున్నాడు. ప్రభుత్వానికి విద్య పట్ల ఎందుకంత నిర్లక్ష్యం.. గతంలో వైయస్ జగన్ ప్రభుత్వంలో విద్యార్థులకు సకాలంలో అన్ని ఫీజులు చెల్లించాం. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బకాయిలు పెండింగ్‌లో పెట్టారు" అని ఆయన విమర్శించారు. అనేక గురుకుల, వివిధ సాంఘీక సంక్షేమ హాస్టళ్ళలో పరిస్థితులపై హైకోర్టు కూడా వ్యాఖ్యలు చేసిందని, విద్యార్థులకు అవసరమైన ఏదీ కూడా ఇవ్వడంలేదని పేర్కొన్నారు. జగన్ తన పాలనలో విద్యా రంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, రూ. 73 వేల కోట్లు ఐదేళ్ళలో విద్యారంగానికి ఖర్చుపెట్టారని, రుచికరమైన మెనూ ఇవ్వడం వల్ల పేద, మైనారిటీ, బలహీన వర్గాల పిల్లలకు చక్కటి నాణ్యమైన భోజనం అందిందని గుర్తు చేశారు. విద్యా రంగంలో అవసరమైన సంస్కరణలు అన్నీ తీసేసి, తిరోగమన దిశగా తీసుకెళ్తున్నారని, కూటమి నేతలు, 18 యూనివర్శిటీలలో వీసీలను తొలగించారని , ఉన్నత విద్యా కమిషన్‌కు ఛైర్మన్‌ను కూడా నియమించలేదని విమర్శించారు. "రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు కలెక్టరేట్ల ముట్టడి, ర్యాలీలు చేస్తున్నారు.. ఒక్క విద్యార్థులే కాదు యువత కూడా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నది.. ఎన్నికల ముందు కూటమి పార్టీలు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నదే వీరి డిమాండ్" అని అన్నారు. బడ్జెట్ కేటాయింపులు కూడా విద్యారంగానికి సరిపోయినంత లేవని, వైఎస్సార్‌సీపీపై ఎదురుదాడి మానుకుని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటమాడకుండా, వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, విద్యార్థులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# కొండూరు గ్రామంలో మహిళ హత్య.

**భార్యను తానే చంపానంటూ పోలీస్ స్టేషన్లో లొంగిపోయిన భర్త.**

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని కొండూరు ఎస్సీ కాలనీలో భార్యపై అనుమానంతో భర్త గొంతు కోసి దారుణంగా హత్య చేసిన సంఘటన జరిగింది. మృతురాలి తండ్రి తిప్పన్న పోలీసులకు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తన కుమార్తె ఈశ్వరమ్మ ను లేపాక్షి కి చెందిన టైలర్ రాజశేఖర్ కు 12 ఏళ్ల క్రితం వివాహం జరిగిందని వివాహం జరిగిందన్నారు. వారు లేపాక్షి ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్నారు అన్నారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నట్టు తెలిపారు. తన కుమార్తె పై అల్లుడు అనుమానంతో నిరంతరం తన కుమార్తెను వేధిస్తుందేవాడు అన్నారు. ఈ బాధను భరించలేక తన బిడ్డలతో కొండూరు గ్రామానికి చేరుకుని ఈశ్వరమ్మ కూలీనాలీ చేసుకుని జీవనం సాగిస్తుందన్నారు. అయితే రాజశేఖర్ మత్తు పానీయాలను సేవించి తాగిన మైకంలో ఇంటికి వచ్చి భార్యను వేధించేవాడన్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి రాజశేఖర్ తాగిన మైకంలో కొండూరు గ్రామానికి రావడం జరిగింది అన్నారు. బుధవారం నాలుగున్నర గంటల ప్రాంతంలో భార్యాభర్తలు గొడవ పడుతున్నారన్న సమాచారంతో తిప్పన్న, అతని పెద్ద కుమారుడు తన కుమార్తె ఇంటికి వచ్చి వారిద్దరికీ నచ్చ చెప్పడం జరిగిందన్నారు. అనంతరం వారి ఇంటికి తిరిగి వెళుతుండగా తన కుమార్తె ఈశ్వరమ్మ కేకలు వేయగా తాను ,తన కుమారుడు పరిగెత్తుకుని వెనక్కి రావడం జరిగింది అన్నారు .ఆ సమయంలో రాజశేఖర్ రక్తపు చేతులతో కత్తిని పట్టుకుని ఇంటి బయటకు వచ్చి తాము చూస్తుండగానే ద్విచక్ర వాహనంపై లేపాక్షివైపు పారిపోయాడు అన్నారు. తామీ ఇంట్లోకి వెళ్లి చూడగా తమ కుమార్తె ఈశ్వరమ్మ రక్తపు మడుగులో పడి ఉందన్నారు. వెంటనే ఆమెను తరలించాడని ప్రయత్నించే లోపే చనిపోవడం జరిగిందన్నారు. మృతురాల తండ్రి తిప్పన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేంద్ర తెలిపారు.

# బొమ్మపర్తి గ్రామంలో జోరుగా సభ్యత్వ నమోదు

ప్రజాభూమి, రాప్తాడు



మండల పరిధిలోని బొమ్మపర్తి గ్రామంలో తెదేపా నాయకులు డీలర్ విశ్వనాథ్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో వేగంగా తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిం చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం ఒక్కరోజే 150 సభ్యత్వాలు నమోదు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతు న్నాయని స్వచ్ఛందంగా ప్రజలే వచ్చి సభ్యత్వ నమోదు చేసుకుంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో భోగినేపల్లి రాము తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ముదిగుబ్బ ఏంపిపి

ప్రజాభూమి, ముదిగుబ్బ



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనారోగ్య బారిన పడిన రోగులను ఎంపీపీ పరామర్శించారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ గదికివెళ్లి అక్కడ చేస్తున్న పలు రకాలైన రక్త పరీక్షలపై ల్యాబ్ టెక్నీషియన్ ఉష, బషీర్ లను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడి మందుల పంపిణిపై ఆరా తీశారు. హాస్పిటల్ చుట్టుపక్కల పిచ్చి మొక్కలు చెత్తచెదారం ఉండటంతో మొదటగా హాస్పిటల్ ఆవరణంలో పరిశుభ్రతను పాటించాలని హాస్పిటల్స్ సిబ్బందికి సూచించారు. మనం శుభ్రంగా ఉండాలి పరిసరాలను శుభ్రపరచుకోవాలి అదే మనకు సగం ఆరోగ్యమని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యురాలు డా.శ్వేతాతో మాట్లాడి రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. నిరూపయోగంగా మారిన భవనాలను కూడా పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ మంజునాథ్, పొడరాళ్లపల్లి సర్పంచ్ నాగభూషణ, కృష్ణమూర్తి యాదవ్ , రాము, అమిర్, చంద్ర, పతి, అంజన్ రెడ్డి, భాస్కర్ నాయక్, పాతూరు నాగభూషణ పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై 3,632 ఎం.వీ. కేసుల నమోదు

**జిల్లా ఎస్పీ పీ.జగదీష్**

**రోడ్డు భద్రతా నియమాలు పాటించని ఉల్లంఘనదారులపై పక్కాగా చర్యలుంటాయి**

ప్రజాభూమి, అనంతపురము



గడచిన 24 గంటల్లో రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై జిల్లాలో 3,632 మోటార్ వెహికల్ (ఎం.వీ.) కేసుల నమోదు చేశారు. రూ.7,99,750 ఫైన్స్ వేశారు. జిల్లా ఎస్పీ పీ.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న 42 పోలీసు స్టేషన్ల పరిధిల్లో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ చేపట్టారు. అంతేకాకుండా, ఓపెన్ డ్రింకింగ్ కేసులు 78, డ్రంకన్ డ్రైవ్ కేసులు 19 నమోదు చేయగా, ఏటిఎంల భద్రతలో భాగంగా 160 ఏటిఎం సెంటర్స్‌ను తనిఖీ చేశారు. గుత్తి, శెట్టూరు, కనేకల్లు పోలీసులు వేర్వేరుగా మట్కా, పేకాటలకు సంబంధించి 15 మందిని అరెస్టు చేసి సుమారు రూ.20 వేలు సీజ్ చేశారు.

**రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించండి**

రోడ్డు భద్రతా నిబంధలలో భాగంగా వాహన చోదకుల వద్ద డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్, ఫోర్ వీలర్ డ్రైవర్లు సీటు బెల్టు ధరించాలి. ఓవర్లోడ్ తో వెళ్లరాదు. మద్యం సేవించి వాహనం నడుపరాదు. వన్ వే లలో వెళ్లరాదు. నో పార్కింగ్ ప్రదేశములలో పార్కింగ్ చేయరాదు. వాహానాలలో అధిక శబ్దంతో కూడిన టేపు రికార్డ్ , తదితరాలు ఉపయోగించ రాదు. అధిక వేగంతో వెళ్లరాదు. నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయరాదు. ద్విచక్ర వాహానాలపై ఇద్దరుకు మించి ప్రయాణిం చరాదు. ముఖ్యంగా... ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకెళ్లరాదు. వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడరాదు. మలుపులు తిరిగేటప్పుడు తప్పనిసరిగా సిగ్నల్ ఇవ్వవలెను. "జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ – 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని" ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దు

**మత పెద్దల సమీక్షలో అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మత పెద్దలు బాల్యవివాహాలను ప్రోత్సహిం చవద్దని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. బుధవారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలతో బాల్య వివాహాల నిర్మూలనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శైలజ మాట్లాడుతూ, చట్ట ప్రకారం బాల్య వివాహాలు నిర్వహించడం నేరమన్నారు. యువకుడికి 21సంవత్సరాలు, యువతికి 18 సంవత్సరాలు ఉంటేనే వివాహం చేయాలన్నారు. అదే విధంగా నిబంధన ప్రకారమే వివాహాలు చేయాలన్నారు. యువతీ, యువకుల సమ్మతం, తల్లిదండ్రుల అంగీకారంతో వివాహం చేసేందుకు అనుమతించాలని తెలిపారు. ఒకవేళ ఎవరైనా బాల్యవివాహాలు చేయాలని ఒత్తిళ్లు చేస్తే వారి వివరాలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆమె తెలిపారు. దేవాలయాలు, మసీదులు, చర్చిలలో వివాహాలు చేసే సమయంలో తప్పనిసరిగా వయసు ధ్రువీకరణ చేసుకోవడంతో పాటు భౌతికంగా కూడా మత పెద్దలు విచారణ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆధార్ వయసు నిర్ధారణకు సరైన ధ్రువీకరణ కాకపోయినా మత పెద్దలు వివాహాలు చేసుకుని యువతీ యువకులకు సంబంధించిన వివరాలను తెలుసుకోవాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. చిన్న వయసులోనే వివాహాలను చేయడం వల్ల ఎన్నో అనర్థాలకు దారి తీస్తాయన్నారు. చిన్న వయసులోని వివాహాలు చేయడం వల్ల సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. వీటిని దృష్టిలో ఉంచుకొని మత పెద్దలు సాధ్యమైనంత మేర తప్పనిసరిగా వయసు ధ్రువీకరణ నిర్ధారించుకుని వివాహాలు చేసేందుకు సమ్మతించాలని తెలిపారు. అనంతరం పలువురు మత పెద్దల సందేహాలకు న్యాయమూర్తి సమాధానాలు చెప్పారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ఎస్సై శ్రీధర్, మత పెద్దలు విద్యాసాగర్, చారు కీర్తి, గోవింద శర్మ, నూరుల్లా, అబ్దుల్ రవూఫ్, సిరాజ్, డేవిడ్, ఏసురత్నం, సుధాకర్, లో క్ అదాలత్ సిబ్బంది హేమావతి, శారద తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల సంస్కృతి సంప్రదాయాన్ని కాపాడండి

**బిజెపి మండల అధ్యక్షుడు రామంజి యాదవ్.**

ప్రజాభూమి, పుట్లూరు.

కొన్ని హిందూ అమ్మవారి దేవస్థానాలు మినహాయించి మిగిలిన అన్నిహిందూ దేవాలయాల చుట్టు పక్కల కనీసం 100 మీటర్ల వరకు ఎలాండి మాంస, మద్యం అమ్మకాలు చేయకూడదు అని హిందూ చట్టం ఉంది. కావునదీనిని అన్ని హిందూ దేవాలయాలు, దేవాలయాల పాలకమండల్లు వీటిని పాటించాలని మనవి, అదే విధంగా అలా ఎక్కడైనా ఉంటే హిందూ మనోభావాలు దెబ్బతీయ కుండా,హిందువుల మనుసు గాయపడకుండ హిందూ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడే విధంగా సంబంధిత అధికారులు చొరవ చూసి హిందువుల గౌరవాన్ని కాపాడాలని అని పుట్లూరు బిజెపి మండల అధ్యక్షుడు రాగేని రామం జి యాదవ్ విజ్ఞప్తి చేయడమైనది.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు.

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండలంలోని ఎ. కొండపురం గ్రామంలో బుధవారం ఉదయం 10:30 కు ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ సమీపంలో జరిగిన రోడ్ ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడ్డారు.

ఆ సంఘటనలో, నిందితుడు సాయి కృష్ణ కారును తాడిపత్రి నుండి అనంతపూర్ వైపు వెళుడగా అప్రమత్తంగా మరియు నిర్లక్ష్యంగా నడిపించగా, మోటారు సైకిల్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి కుంచెపు నెట్టికంటి (68 సంవత్సరాల) వెనుక వైపు నుండి ఢీకొట్టడంతో గాయపడ్డారు, గాయపడినబాధితుడిని తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు.

# రబీ లోపంట నమోదు చేసుకోండి. ఏవో కాత్యాయని.

ప్రజ భూమి ,పుట్లూరు.

పుట్లూరు మండలం రబీ 2024 లో సాగు చేసిన పంటలను ఈ– పంట ద్వారా పంట నమోదు చేసుకోవాలని ఏవో కాత్యాయని రైతులను కోరడమైనది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ పొలం పాస్ బుకు, ఆధార్ పత్రాలతో సంబంధిత గ్రామ వ్యవసాయ, ఉద్యాన అసిస్టంట్ ను సంప్రదించి రబి పంట నమోదు చేసుకోవాలని కోరడమైనది. రబీ 2024–25 లో సాగు చేసిన ప్రతి ఎకరా ప్రతి పంట తప్పనిసరిగా ఈ–క్రాప్ నందు నమోదు చేయాలని పుట్లూరు మండల అన్ని గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన విస్తరణ అధికారులని సూచిండమైనది.మరింత సమాచారం కోసం మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని ఆమె తెలిపారు

# పేపర్ బ్యాలెట్ వ్యాజ్యం కొట్టివేత

- **పేపర్ బ్యాలెట్ విధానాన్ని పున:ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని కొట్టేసిన సుప్రీంకోర్టు**
- **జిల్లాకు ఉత్తర్వులు అందాయి**
- **కోర్టు తీర్పు సారాంశాన్ని వివరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



భారత ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్ విధానాన్ని పునః ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసినట్లు జిల్లా కేంద్రానికి ఉత్తర్వులు అందాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. తెలిపారు. ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ పై పిటీషనర్ డాక్టర్ కె.ఎ.పాల్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని అన్నారు. పిటిషన్ ను తిరస్కరించిన సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసిందని, ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవి.ఎం.ల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తి చూపిందన్నారు. పిటిషనర్ వాదనల్లో ఎలాంటి మెరిట్ ను కనుగొనలేదని, ఎన్నికల్లో ఈవీఎంల వ్యవస్థతో రాజకీయ పార్టీలకు ఎలాంటి ఇబ్బంది లేదని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి.వరాలే లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. కేసు కొట్టివేసి పూర్తి వివరాలను అందజేశారు. భారత్ లో ఫిజికల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించాలని కోరుతూ మత ప్రచారకుడు డాక్టర్ కె.ఏ. పాల్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసింది. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు పాల్పడినట్లు రుజువైతే అభ్యర్థులపై కనీసం 5 సంవత్సరాల పాటు అనర్హత వేటు వేయాలని ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేయమని ఇతర అభ్యర్థనలతో పాటు కోరడం జరిగింది. పిటీషనర్ ఇన్పర్సన్ గా హాజరైన డాక్టర్ పాల్ తొలుత జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి. వరాలే లతో కూడిన ధర్మాసనం ముందు ఇలా సమర్పించారు. ఈ పిల్ ను నేను చాలా ప్రార్థనల తరువాత దాఖలు చేశాను అన్నారు. ఆయన ముగించడానికి ముందే జస్టిక్ నాథ్ మౌఖికంగా ఇలా వ్యాఖ్యానించారు. మీరు ఇంతకు ముందు కూడా పిల్స్ దాఖలు చేశారన్నారు. ఇంత అద్భుతమైన ఆలోచనలు మీకెలా వచ్చాయి? అని ప్రశ్నించారు. దీనిపై పిటిషనర్ స్పందిస్తూ, "తాను ఇప్పుడే లాస్ ఏంజిల్స్ లో జరిగిన గ్లోబల్ పీస్ సమ్మిట్ నుంచి వస్తున్నానని, శనివారం జరిగిన శిఖరాగ్ర సదస్సు ఘన విజయం తరువాత ఇప్పుడే వచ్చానని చెప్పారు. ఈ పిల్ లో నాకు మద్దతుగా 180 మంది రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, న్యాయమూర్తులు ఉన్నారు. నేను గ్లోబల్ పీస్ ప్రెసిడెంట్ని, నేను 3,10,000 మంది అనాథలను, 40 లక్షల మంది వితంతువులను సంరక్షించానన్నారు. ఢిల్లీలో 5 వేల మంది వితంతువులున్నారన్నారు. రాజకీయ రంగంలో ఎందుకు జోక్యం చేసుకోవాలనుకుంటున్నారని జస్టిస్ నాథ్ ప్రశ్నించగా, దీనిపై ఆయన స్పందిస్తూ, ఇది రాజకీయం కాదు. చూడండి, నేను 155 దేశాలకు ప్రపంచంలోని ప్రతి దేశానికి వెళ్లాను, మీరు బ్యాలెట్ పేపర్ ఓటింగ్ ను చూస్తే ప్రపంచంలోని ప్రతి ప్రజాస్వామ్యాన్ని చూస్తే ఫిజికల్ బ్యాలెట్ పేపర్ ఉంటుందని, ప్రతి దేశం, 180 దేశాలు నియంతలు తప్ప, వారికి ఎన్నికలు లేవు కాబట్టి, పుతిన్ తో కలిసి రష్యాకు, అసద్తో సిరియాకు, చార్లెస్ టేలర్తో లైబీరియాకు వెళ్లి ఆయన్ను జైలు నుంచి బయటకు తీసుకొచ్చాను. ప్రస్తుతం ఆయన జైల్లో ఉన్నారు. ఆయన సతీమణి కూడా శనివారం సదస్సుకు హాజరయ్యారు. మేము ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తున్నాము" అన్నారు. ఇది ఆర్టికల్ 14, 19, 21ల ఉల్లంఘనేనని డాక్టర్ పాల్ వాదించారు. ఈ రోజు రాజ్యాంగ దినోత్సవం, యువర్ ఆనర్ ఈ కేసును విచారించడానికి చాలా ముఖ్యమైన రోజు అని వ్యాఖ్యానించారు. తనను ఆర్టికల్ 32 కోర్టును ఆశ్రయించడానికి, వాస్తవాలను సమర్పించడానికి అనుమతిస్తుందని డాక్టర్ పాల్ తన వాదనలను కొనసాగించారు. "వాస్తవాలు చాలా స్పష్టంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. అందరికీ తెలుసు కానీ ప్రత్యోపాయం ఎందుకు లేదు? 43 ఏళ్లుగా ప్రపంచ ప్రధానులకు, దేశాధినేతలకు మానవతావాద, రాజకీయ సలహాదారుగా ఉన్నాను. ప్రస్తుత ప్రధానితో సహా గత ఆరుగురు ముఖ్యమంత్రులు, ప్రధానులు కూడా నా సదస్సుకు హాజరయ్యారు. ఆగస్టు 8న 18 రాజకీయ పార్టీలు, న్యూఢిల్లీలోని లె మెరిడియన్లో ఈ ప్రార్థనకు మద్దతు తెలిపాయి అంటే మీరు కూడా ఆశ్చర్యపోతారు.. ప్రార్థన అంటే ఏమిటి? మిగతా ప్రపంచాన్ని అనుసరిద్దాం. మొత్తం 197 దేశాల్లో 180 దేశాలు అనుసరిస్తున్న విధానాన్ని అని మనం అనుసరించాలన్నదే. ప్రపంచం కంటే భారత్ బిన్నంగా ఉండాలని మీరు కోరుకోవడం లేదా అని జస్టిస్ నాథ్ మౌఖికంగా ప్రశ్నించగా.. అవినీతి ఉంది కాబట్టి అని సమాధానమిచ్చారు. ఈ వాదనను తోసిపుచ్చిన జస్టిస్ నాథ్ ఎలాంటి అవినీతి లేదు. అవినీతి అని ఎవరు చెప్పారు?", తన వద్ద అవినీతికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని డాక్టర్ పాల్ పేర్కొన్నారు. తొమ్మిది వేల కోట్లు, వంద కోట్ల డాలర్లకు పైగా నగదు, బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల సంఘం ఏడాది జూన్లో ప్రకటించిందని, దాని పర్యవసానం ఏమిటని, ఇప్పటికే గత ముగ్గురు ఎన్నికల కమిషనర్లను కలిసి ఆధారాలు అందజేశామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని ఆయన అన్నారు. దీనిపై జస్టిస్ నాథ్ స్పందిస్తూ ఎన్నికల సమయంలో మాకు ఎప్పుడూ డబ్బులు అందలేదు. మాకు ఏమీ అందలేదు. డాక్టర్ పాల్ కొనసాగిస్తూ, ఇటీవలి ఎన్నికల్లో నేను మాఫియాను చూశాను. నేను పోలీస్ గా ఉన్నాను, పోలీసులు, ఇతరులు నన్ను గౌరవిస్తున్నందున నన్ను వదిలేశారు. నమ్మశక్యం కాని అవినీతి కారణంగా ఎమ్మెల్యేలు లోపలికి వెళ్లి అక్షరాలా ఈవీఎంలను పగులగొట్టారని స్వామి సహా కొందరు సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేశారు. కాబట్టి, ఇది ఊహకు అందనిది. మా సదస్సుకు హాజరైన నిపుణుడు ఎలాన్ మస్క్ తీసుకోండి. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయొచ్చని ఆయన లిఖితపూర్వకంగా పేర్కొన్నారు. 2018లో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చని ట్వీట్ చేశారని, ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి, నేను ఈవీఎంలను ట్యాంపరింగ్ చేశారనే తన ట్వీట్లను జత చేశానని చెప్పారు. జస్టిస్ నాథ్ పిల్ ను కొట్టివేస్తూ ఇలా అన్నారు. "ఇక్కడ ఏం జరుగుతోంది. ఎన్నికల్లో ఒకవేళ మీరు గెలిస్తే ఈవీఎంల ట్యాంపరింగ్ జరగలేదని.. ఎన్నికల్లో ఓడిపోతే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసారు అని, చంద్రబాబు నాయుడు ఓడిపోయినప్పుడు ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయొచ్చని చెప్పారు. ఇప్పుడు ఈసారి జగన్ మోహన్ రెడ్డి ఓడిపోయారని, ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయొచ్చని ఆయన అంటున్నారని అన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677